RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

తెలంగాణ తల్లి

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 95 | సోమవారం , జూలై 21 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-



# తెలంగాణ సింగర్ రాహుల్ సిప్లిగంజ్

## రూ. కోటి నజరానా ప్రకటించిన రేవంత్

**హైదరాబాద్:** సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని పేర్కొన్నారు.పాతబస్తీ నుంచి ఆస్కార్ వరకు..హైదరాబాద్.. పాతబస్తీ కుర్రాడైన రాహుల్ సిప్లిగంజ్.. తన సింగింగ్ టాలెంట్‌తో అంచెలంచెలుగా ఎదిగాడు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాటతో అంతర్జాతీయ స్థాయిలో సంగీత ప్రియులను అలరించాడు. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే! ఆస్కార్ అవార్డు పొందిన తర్వాత రాహుల్‌కు 2023 మే 12న టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో



రేవంత్ రెడ్డి రూ.10 లక్షల నగదు ప్రోత్సాహం అందించారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోటి రూపాయల నగదు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వం నుంచి బహుమతి ఉంటుందని సీఎం రేవంత్ చెప్పారు. నేడు పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు రూ.కోటి నజరానా ప్రకటించారు. త్వరలోనే ఈ రివార్డ్ ను అందజేయనున్నారు.

# సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని

## అభివృద్ధి చేస్తాం: భట్టి విక్రమార్క

**హైదరాబాద్:** బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కవ్యాఖ్యానించారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఆదివారం) లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని మల్లు భట్టి విక్రవార్క దర్శించుకున్నారు. అమ్మవారికి మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మల్లు భట్టి విక్రమార్కని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నానని అన్నారు. దాదాపు రూ.1290 కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు



విడుదల చేశామని వెల్లడించారు. రూ.20 కోట్ల నిధులు హైదరాబాద్‌లో బోనాల కోసం విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహంకాళి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.అమ్మవారి దర్శించుకున్న ప్రముఖులుసింహవాహిని మహంకాళి అమ్మవారి దర్శనం కోసం పలువు రు ప్రముఖులు క్యూ కడుతున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ కవిత, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దర్శించుకున్నారు.లాల్ దర్వాజా బోనాల ఉత్సవాల్లో మొదటిసారి పాల్గొన్నా:మంత్రి వాకాటి శ్రీహరిలాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మొదటిసారి పాల్గొన్నానని మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ ప్రభుత్వానికి అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని మంత్రి వాకాటి శ్రీహరి కోరుకు న్నారు.అమ్మవారికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవితఅ మ్మవారి బోనాల జాతరలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పి ంచారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు తీసుకున్నారు కవిత. తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. సుమారు 117 సంవత్సరాల చరిత్ర అమ్మవారికి ఉందని తెలిపారు. అమ్మవారి దయతో తెలంగాణ సుభి క్షంగా ఉండాలని ఎమ్మెల్సీ కవిత కోరుకున్నారు.

## వచ్చే నెల 19న ఓయూ స్నాతకోత్సవం.



**ఉస్మానియా యూనివర్సిటీ:** ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవాన్ని వచ్చేనెల 19న నిర్వహించనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణ హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసాన్ని వెలువరించనున్నారు. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించనున్నారు.పట్టాలు తీసుకోనున్న అభ్యర్థులు ఇప్పటికే దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత రాష్ట్ర గవర్నర్, అధికారులు ప్రకటన వెలువరించారు.

# ఇచ్చిన హామీలను

## నెరవేర్చుతున్నాం : మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్,:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, గనుల ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.ఆదివారం చెన్నూర్ మండలం కిష్టంపేటలో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాలు' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయగా, స్వయంశక్తి మహిళా సంఘాలకు రూ.25 కోట్లు విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు.గత ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని చెప్పి విస్మరిం చిందని, మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ ఒక్కడే కోటీశ్వరుడు అయ్యాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు నిధులు వృధా చేసి కాంట్రాక్టర్లను ధనవంతులుగా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుకాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాదికారతకు పెద్ద పీట వేసిందని, జిల్లా



లోని 246 స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేసి కొత్త మార్గాన్ని చూపిస్తోందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కూడా సమర్థంగా అందిస్తుందని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలుభివృద్ధి ప్రాధాన్యతలో భాగంగా మండలంలోని సోమనపెల్లి గ్రామంలో రూ. 200 కోట్లతో ఇంటిగేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామని, గత 18 నెలల్లో 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్, నియోజకవర్గంలో 8,000 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, చెన్నూరులో బస్ డిపో నిర్మాణం కోసం రవాణా మంత్రికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

# అమరావతి రైల్వేలైనుకు

## కసరత్తులు భూ సేకరణకు నోటీసు

**అమరావతి వెలగపూడి:** ఏపీ రాజధాని అమరావతి రూ.2,047 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అమరావతి రైల్వేలైన్ భూ సేకరణకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరు రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ సేకరణపై అభ్యంతరాలుంటే తెలపాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. భూసేకరణకు అభ్యంతరాలు ఉంటే, జూలై 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ధ్రువపత్రాలతో హాజరవ్వాలని గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ నోటీసులు జారీ చేశారు.తెలంగాణాలోని ఎర్రుపాలెం నుంచి రాజధాని ప్రాంతం మీదుగా నంబూరు వరకూ 56 కిలోమీటర్ల మేర నూతన రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. అందుకుగాను రూ. 2,545 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఖమ్మం జిల్లాలో 25 ఎకరాలు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మొత్తం 864 ఎకరాల భూమి రైల్వేలైన్‌కు అవసరం. రాజధాని రెండో విడతలో భాగంగా భూ సమీకరణ జరిగే అమరావతి, తుళ్లూరు, తాడికొండ మండలాల మీదుగా రైల్వేలైన్ వెళ్తుంది. ఈ ప్రాంతాల్లో భూ సమీకరణకు సంబంధించి గ్రామసభలు నిర్వహిస్తున్నారు.అమరావతి, తుళ్లూరు, తాడికొ ండ,పెదకాకాని తదితర మండలాల్లోని రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతుండటంతో ఇంకా పెగ్ మార్కింగ్ నిర్వహించలేదు. రెవెన్యూ అధికారుల చర్చలు ఓ కొలిక్కి వచ్చిన అనంతరం అక్కడ కూడా పెగ్ మార్కింగ్ను పూర్తి చేయనున్నారు. రైల్వేలైన్ భూ సేకరణకు 2024వ సంవత్సరంలో



అభ్యంతరాలు తెలిపిన రైతులు, భూయజమానులకు ప్రస్తుతం వ్యక్తిగతంగా నోటీసులను పంపించారు.తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, ఎర్రుపాలెం, ఆంధ్రప్రదేశ్లోని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని గూడెం మాదవరం, పెద్దాపురం, అల్లూరు, జుజ్జూరు, నరసింహారావుపాలెం, చెన్నారావుపాలెం. కంచికచర్ల మండలంలోని పరిటాల, గొట్టుముక్కల. ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు, చిలుకూరు.పల్నాడు జిల్లాలోని అమరావతి మండలంలో ఎంద్రాయి, కర్లపూడి, వైకుం ఠపురం. తుళ్లూరు మండలంలోని మోతడక, వడ్డమాను. తాడికొండ మండలంలోని తాడికొ ండ, కంతేరు, పెదపరిమి. పెదకాకాని మండలంలోని పెదకాకాని, కొప్పురావూరు గ్రామాల్లో రైల్వే లైనుకు భూమిని సేకరిస్తున్నారు. అమరావతి రైల్వేలైన్ ప్రాజెక్టుకు అవసరమైన భూమిలో ప్రైవేటు భూములు 741.8 ఎకరా లు, ప్రభుత్వ భూములు 98.2 ఎకరాలు, ఇనాం భూములు 52.01 ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఏయే మండలాల్లోనైతే భూసేకరణ కొలిక్కి వచ్చిందో, వాటికి సంబంధించి డ బ్బులనురైల్వేశాఖత్వరలోనే డిపాజిట్ చేయనుంది.

# నేను ఏ పార్టీలోకి వెళ్లను

## : రాజాసింగ్

**హైదరాబాద్ :** తాను ఏ పార్టీలోకి వెళ్లనని ఎమ్మెల్యే రాజాసింగ్ వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్లో రాజాసింగ్ మీడియాతో మాట్లాడారు. గోషామహల్ అంటే భారతీయ జనతా పార్టీ అడ్డా అని రాజాసింగ్ అన్నారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పథవికీ తనను బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తానని అయన పేర్కొన్నారు.



## కొన్ని దుష్టశక్తులు....

### ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** బోరబండ పోచమ్మ బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతీ ఆదివారం పాల్గొన్నారు. అమ్మవారికి బోనాలను విజయశాంతి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు విజయ శాంతిని ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. పోరాటాలు చేసి తీసుకువచ్చిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ అని అభివర్ణించారు. కొన్ని దుష్టశక్తులు తెలంగాణ లోపలికి రావడానికి ప్రయత్నిస్తున్నాయని షాకింగ్ కామెంట్స్ చేశారు విజయశాంతి.తెలంగాణ అనేది అక్షయపాత్ర అని ఉద్ఘాటించారు. తెలంగాణని దోచుకోడానికి మళ్లీ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆక్షేపిం చారు. ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడవాలని పిలుపు



నిచ్చారు. కాంగ్రెస్ ప్రజల పార్టీ అని.. దుష్ట శక్తులు మాట్లాడేవి పట్టించుకోవద్దని చెప్పుకొచ్చారు. ప్రజల గుండెల్లో తెలంగాణ ఉందని నొక్కిచెప్పారు. ఎవరిని రాష్ట్రంలోకి రానివద్దని ఎమ్మెల్సీ విజయశాంతి కోరారు..

## పలు ప్రాంతాల్లో

# భారీ వర్షం

**హైదరాబాద్, జులై 20:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరా బాద్ మహానగరంలో వరుసగా నాలుగో రోజు వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంబర్‌పేట్, తార్నాక, ఉప్పల్, హబ్సిగూడ, మలక్‌పేట, చాదర్‌ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, హిమాయత్ నగర్, నల్లకుంట తోపాటు బషీర్‌బాగ్‌లో భారీ వర్షం కురుస్తుంది. బంగా ళాఖాతంలో ఉపరితల ద్రోణి అవరించి ఉంది. దీంతో జులై 24వ తేదీన ఉత్తర బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ క్రమంలో రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రా ల్లో వర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ వెల్లడించింది. అలాగే తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుందని సూచిం చింది.అందులోభాగంగా హైదరాబాద్ సహా 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మరోవైపు శనివారం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు ఆయన సూచించారు.ఇంకోవైపు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్‌వర్క్స్‌తోపాటు ఇతర అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు.

## మరోసారి విదేశీ పర్యటనకు

### నరేంద్ర మోదీ - బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్

**ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ జులై 23-24 తేదీల్లో బ్రిటన్‌లో పర్యటించనున్నారు. ఇది మోదీకి నాల్గో అధికారిక పర్యటన కానున్నది. అనంతరం ప్రధాని మోదీ జులై 25-26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మోయిజు ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ మాల్దీవుల పర్యటనకు వెళ్లబోతున్నారు. ఇది ఆయనకు మూడో మల్దీవుల పర్యటన. అధ్యక్షు డు మోయిజు మాల్దీవుల్లో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల పర్యటన ఒక విదేశీ దేశాధినేత తొలి పర్యటన కానున్నది. యూకే పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో వివిధ అంశాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇద్దరు నాయకుల మధ్య చర్చలు జరగనున్నాయి .ప్రధానమంత్రి మోదీ తన యూకే పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్-3ను సైతం కలిసే అవకాశం ఉన్నది. రెండు దేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, పురోగతిపై చర్చించనున్నాయి.



వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణ, భద్రత, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం తదితర అంశాలపై చర్చలుంటాయి. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రధానమంత్రి మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతారు. వివిధ అంశాలపై మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజుతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-మాల్దీవులు ఉమ్మడి ఆర్థిక, సముద్ర భద్రతా ఒప్పందంపై పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు.

# సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

## కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నాయి



**నల్గొండ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో నిన్నపర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ్యలో సీఎం మాట్లాడారు. ఈక్రమంలో రాబోయే పదేళ్లు తానే ముఖ్యమంత్రినని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిస్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు రాజ్‌గోపాల్‌రెడ్డి.గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పెద్దలపై గుర్రుగా ఉన్నారు రాజ్‌గోపాల్‌రెడ్డి. మంత్రి పదవి ఇవ్వకపోవడంతో తన అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలని తప్పుపట్టారు. సీఎం వ్యాఖ్యలు కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుందని చెప్పుకొచ్చారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా నాయకులు

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాజుల యాదగిరి.**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి కి ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన గాజుల యాదగిరి సత్యలక్ష్మి కుటుంబ సభ్యులు, వీరిని సాధారణంగా ఆహ్వానించి పూజారి గారు ప్రత్యేక పూజలు నిర్వహించినారు, మీడియాతో గాజుల యాదగిరి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వము లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపైన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తి అవుతున్నాయని, భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఉండే విధంగా గుడి చైర్మన్ కొమ్మిరెడ్డినరేష్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ నిర్వహించి పనులు చేపిస్తున్నారని, వారికి మరియు కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# మాజీ వైస్ ఎంపీపీఆవుల సత్యం తల్లి అనారోగ్యంతో చికిత్స పొందగా

**పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి జూలై 20తెలంగాణ పత్రిక :** గొల్లపల్లి మండల వైఎస్ ఎంపిపి ఆవుల సత్యం తల్లి అనారోగ్యంతో బాధపడుతు జగిత్యాల ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు

# అటవీ బోర్డులో ఆమోదించిన తీర్మానాలను వెంటనే అమలు చేయాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 20 (తెలంగాణ పత్రిక):** జన్నారంలో సామాజికవేత్త భూమా చారి చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం ఐదో రోజుకు చేరుకుంది. అభయారణ్యంలో భారీ వాహనాలను అనుమతించాలని కోరుతూ భూమాచారి చేపట్టిన దీక్షలో బిజెపి ఎస్టీ సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బద్రీ నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అటవీ ఆంక్షలతో జన్నారం మండల అభివృద్ధి ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ బోర్డులో ఆమోదించిన తీర్మానాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రెబ్బెనలో ఘనంగా బోనాల పండుగ



**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో మాదిగ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగను జరుపుకున్నారు. ముందుగా ఊరేగింపుగా ఎల్లమ్మ గుడి వద్దకు వెళ్లి, ఎల్లమ్మ బోనాలు సమర్పిం చారు. అనంతరం పట్టు వస్త్రాలు రాజేశ్వరి దంపతులు మరియు కుటుంబ సభ్యులతో ఎల్లమ్మ తల్లికి ఓడి పోశారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు, ముక్కులు తీర్చుకున్నారు, గుడికి ఆటపాటలతో ర్యాలీగా బయలుదేరిన మాదిగ సామాజిక వర్గమునకు మాజీ జెడ్పిటిసి వేముల సంతోష్, , మాజీ సర్పంచ్ భూమినేని ఆహల్యదేవి, సహకార సంఘం ఉప చైర్మన్ రంగు మహేష్ గౌడ్ , నాయకులు అన్నపూర్ణ మురళి గౌడ్, కుందారపు శంకరమ్మ, వినోద్ జైస్వాల్ రాజా గౌడ్ వివిధ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# నంబాల గ్రామంలో వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి



**తెలంగాణ పత్రిక జులై 20 దండేపల్లి:** దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో వివరాలు ఇలా ఉన్నాయి లక్షట్ పేట పట్టణం నుండి ఐదుగురు యువకులు రెండు ద్విచక్ర వాహనాలపై ఉదయం నంబాల శివారు గ్రామం వైపు వెళ్ళుచుండగా ప్రమాదవశాత్తున ద్విచక్ర వాహనం మట్టి కుప్పకు తగిలి రుద్రవంశీ 17 సంవత్సరాల అనే యువకుడు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. మరొకరు వ్యవసాయ బావి బయట చెట్టును పట్టుకొని లక్కీ అనే యువకుడు ప్రమాదం నుండి బయటపడ్డాడు. ఈ వాహనం వెనుకా ద్విచక్ర వాహనాలపై వస్తున్న మిగతా స్నేహితులు గమనించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు సమాచారం. దండేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు,

# దమ్ము చక్రాలు చోరీ



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై20:** తల్లాడ మండలంలోని పలు గ్రామాలలో దమ్ము చక్రాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడంజరుగుతుంది.మండలం లోని మంగాపురం వద్ద రోడ్డుపై ఉన్న దమ్ము చక్రాలు దొంగలించబడాయి.వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినందున ట్రాక్టర్ యజమానులు పొలం రోడ్లవెంబటి దమ్ము చక్రాలు విడిచిన సంఘటనలు చాలా ఉన్నాయి కానీ ప్రస్తుత కాలం లో కొందరు కేటుగాళ్ళు వాటిని కూడా వదలడం లేదు .ట్రాక్టర్ ఉన్న ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సదరు ట్రాక్టర్ యజమాని తెలిపారు.దీని పై సంబంధిత సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ట్రాక్టర్ యజమానులు కోరడం జరిగింది.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం....

**డిక్కీ జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్**





**గొల్లపల్లి జూలై 20తెలంగాణ పత్రిక :** జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో మాజీ మంత్రివర్యులు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘము అధ్యక్షులు శ్రీ. కొప్పుల ఈశ్వర్ నివాళ్లు అర్పించారు. దేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... భారతదేశనికి అంబేద్కర్ అందించిన ఆలోచన విశ్వవ్యాప్తం అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుక బడిన వర్గాలు, మైనారిటీస్ కోసం అనేక పోరాటాలు మహనీయులు చేసారని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని రక్షణలు చాలా వెనుక బడిన వర్గాలు తెలుసుకోకుండా ఉన్నారు. ప్రతి ఆదివారం నిమ్న వర్గాలకు సంబందించిన ఒక ముఖ్యమైన ఆర్టికల్ పై వివరణ చెప్పువాల్సిందిగా సూచించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్నా ఇట్టి కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని ఆకాన్షించారు.రాజ్యాంగం పరిరక్షణ చేసుకోవాలని రాజ్యాంగన్ని మార్చే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బొగ్గుగని కార్మిక సంఘము అధ్యక్షులుగా నియామకం పొందిన నేపత్యంలో నల్ల శ్యామ్ కొప్పుల ఈశ్వర్ నీసన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్ల శ్యామ్, ఓరగంటి రమణారావు, మేనేని రవిందర్ రావు, గోస్కుల జలందర్, మాధవరావు, బొల్లం రమేష్, నేరెళ్ల గంగారెడ్డి, ఆనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, తక్కళ్ళ దేవయ్య మద్దెల నారాయణ, నకుమల్ల లక్ష్మీనారాయణ, కాయితి శ్రీనివాసు , బొల్లం ప్రభాకర్, జవ్వాజి శంకర్, బత్తుల ప్రదీప్ రావు, ప్రవీన్, ఐలేని ఆనందరావు,తూము పూర్ణ చందర్, బొంకంటి రవి, కడమండ వెంకటి, ఆవారి చందు, భీమ సత్తయ్య, బలభక్తుల కిషన్, బత్తుల రాజేందర్, మహిళలుతదితరులు పాల్గొన్నారు

# కవ్వాల్ లో ఘనంగా ఇందూర్ పోచమ్మ బోనాలు....!





**మంచిర్యాల జిల్లా తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" జులై 20:** కవ్వాల్ గ్రామంలో ఆదివారం గ్రామస్థులు ఇందూర్ పోచమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు వేకువజామునే లేచి బోనాలు సిద్ధం చేశారు. గ్రామస్థులంతా పెద్దఎత్తున బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులుఅంత ఇందూర్ పోచమ్మ తల్లి వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మొక్కుకున్నరు. ఈ సందర్భంగా పలు రకాల పూజలు చేస్తారు. డిల్లెం పల్లెం చప్పుళ్లతో పోతురాజులు, శివసత్తుల విన్యాసాలతో పాటు పసుపు బండారులు, వేపల సువాసనల నడుమ కల్లు సాకలతో ఆ అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. బోనాల ఊరేగింపు సమయంలో నువ్వు పెద్దపులి ఎక్కినావమ్మో.. అంటూ అందరూ కలిసి ఆడుతూ పాడుతూ చేసే ఆ వేడుకే తెలంగాణ బోనాల జాతరకు ప్రత్యేక ఆకర్షణీయం. దశాబ్దాల చరిత్ర కలిగిన బోనాల జాతర తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమైంది. ఈ కార్యక్రమంలో కులస్థులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీల గెలుపుకు అందరం పాటుపడాలి



**కామారెడ్డి ,జులై 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలి కుల బాంధవులు పోటీలో నిలబడి విజయం సాధించుటకు అందరం ఐకమత్యంతో కృషి చేయాలని కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బత్తిని సిద్ధ రాములు అన్నారు స్థానిక పద్మశాలి సంఘం ఆలయం ఆవరణలో జరిగిన మండల పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశంలో మండల కమిటీ పదవీకాలం పూర్తయినందున నూతన కార్యవర్గం ఎన్నిక కోసం సమావేశం కాగా జిల్లా పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐరన్ నరసయ్య ఆధ్వర్యంలో మండల పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సిద్ధ రాములు మాట్లాడుతూ పద్మశాలీలందరం ఐక్యంగా ఉండి దేనికైనా పోరాటానికి సిద్ధంగా ఉండాలని బీసీల కు ఇప్పటి ప్రభుత్వం 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు మండల పద్మశాలి సంఘం ఈ ఎన్నికల కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐరన్ నరసయ్య తో పాటు దోమకొండ ముత్యంపేట్ సంగమేశ్వర్ గ్రామాల పద్మశాలి సంఘం ల ప్రతినిధులు పాల్గొన్నారు

దోమకొండ మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా బత్తిని సిద్ధ రాములు ఉపాధ్యక్షులుగా సిరియాద సిద్ధరాములు సబ్బని జగదీష్ గర్దాస్ నరహరి వంగరి ప్రకాష్ ప్రధాన కార్యదర్శిగా సిరిమల్లె రాజు సహాయ కార్యదర్శులుగా బాల సురేందర్ నాగుల ప్రసాద్ గర్దాస్ రమేష్ రవీందర్ కోశాధికారిగా వెల్దండ రవీందర్ లతోపాటు పదిమంది సలహాదారులను ఎన్నుకున్నారు

# జూలై 23 విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి**
**ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలి**
**పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**
**ప్రైవేట్ విద్యా సంస్థల షూ టై బెల్ట్ పాఠ్యపుస్తకాల విక్రయ దందాను అరికట్టాలి**
**తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి**
**ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్**



**హుజురాబాద్ జూలై 20 (తెలంగాణ పత్రిక):** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన తలపెట్టిన విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్ కోరారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్ లు కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అసలే వర్షాకాలం వర్షం కురిస్తే చాలా వరకు హాస్టల్ భవనాలు పాఠశాల భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందని వెంటనే వాటిని కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు దాదాపు 8000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ మరియు డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ లు అందించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని ,రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతులు లేని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలను, కళాశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో షూ టై బెల్ట్ పాఠ్య పుస్తకాల దందాపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీనివాస్ నగర్ లో బంగారు ఉప్పలమ్మ తల్లి పూజలో పాల్గొన్న బండారు కవిత రెడ్డి.





**కోదాడ జూలై 20 :** శ్రీనివాస నగర్ లో కొలువై ఉన్న శ్రీ బంగారు ఉప్పలమ్మ తల్లి ఆషాడమాస సందర్భంగా శ్రీ శాకంబరిదేవి రూపంలో అలంకరించి అమ్మవారికి కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ సీనియర్ నాయకురాలు బండారు కవితా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కవితా రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి 31 వ వార్డు మాజీ కౌన్సిలర్ తీపిరిశెట్టి సుశీల సూర్యనారాయణ రాజు, యాద సుధాకర్, కాలింగి రామారావు, కొండ్లె రవి కుమార్, నేరెళ్ల అశోక్, దేవి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నేరెళ్ల ఉష, గంగవరపు నీల దేవి రెడ్డి, సుబ్బలక్ష్మి రాజ్యలక్ష్మి తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# హనుమాజీపేట నక్క వాగుపై నూతన బ్రిడ్జిని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**చిరకాల వాంఛ నెరవేరిన వేళ**





**వేములవాడ రూరల్, జూలై,20, తెలంగాణ పత్రిక:** హన్మాజీపేట నక్క వాగుపై నూతన బ్రిడ్జిని లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట నక్క వాగుపై 11.55 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఎన్నో దశాబ్దాలుగా తాము పడుతున్న కష్టాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# గాంధారి మైసమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న వివేక్ వెంకటస్వామి





**మందమర్రి టౌన్ జూలై 20 (తెలంగాణ పత్రిక ):** మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లీ బోనాల జాతరలో మరియు బొక్కలగుట్ట గ్రామం లోని రైతు వేదికలో మంత్రి హోదాలో మొదటి సారి గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన సన్మాన సభలో, పాల్గొన్నారు,అనంతరం శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మ అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతరలో పాల్గొని మొక్కులు చెలించారు.

# సిపిఐ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



**సదాశివపేట, జూలై 20, ( తెలంగాణ పత్రిక ):** :సిపిఐ నాలుగో మహాసభలను ఆగస్టు 2,3వ తేదీ ల్లో జరగనున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజొద్దిన్ అన్నారు. ఆదివారం సదాశివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా నాలుగో మహా సభల కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నారాయణఖేడ్లో వచ్చే నెల రెండు మూడవ తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు కార్యకర్తలు నాయకులు తరలి రావాలి అన్నారు . సదాశివపేట సంగారెడ్డి మునిపల్లి కొండాపూర్ నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్య సదాశివపేట సంగారెడ్డి మునిపల్లి కొండాపూర్ మండలాల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్య లో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం ఎ. రెహమాన్ , వ్యవసాయ కార్మిక సంఘం మహిల కార్యదర్షి బుజ్జమ్మ, సీనియర్ నాయకులు పూలమ్మ, మునిపల్లి మండల నాయకురాలు గంగమ్మ, లడ్డు లక్ష్మి, శివ లీలా, సరస్వతి, బేబీ, బిపాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు తీసుకోవాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 20 (తెలంగాణ పత్రిక):** ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను తీసుకోవాలని మంచిర్యాల జిల్లా బంజారా యువజన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్ నాయక్ కోరారు. జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ప్రజలకు భారత్ ఆయుష్మాన్ కార్డుల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడే ఆయుష్మాన్ భారత్ కార్డులతో దేశవ్యాప్తంగా వైద్య చికిత్సలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# డప్పు వాయిద్యాలతో ముత్యాల పోచమ్మ బోనాలు




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 20 ( తెలంగాణ పత్రిక ) :** ముత్యాల పోచమ్మ వాడ భక్తులందరు ఘనంగా పోచమ్మ తల్లి ని ఏటా మొక్కలు చెల్లించు కుంటున్నారు ప్రతీసంవత్సరం ఆషాడ మాసం సందర్భంగా చివరి ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించడం ముత్యాల పోచమ్మ వాడ భక్తుల ఆనవాయితని భక్తులందరూ నియమ నిష్టతో భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకోవడం బోనాలు సమర్పించారు కులమతాలకు అతీతంగా వాడలో నివసించే ప్రతి ఒక్కరూ అమ్మవారికి బోనాలు సమర్పించుకొన్న భక్తులు చెల్లించారు ముత్యాల పోచమ్మ నుండి భక్తులందరూ బయలుదేరి పోచమ్మ వాడ మెయిన్ రోడ్ జండా చౌరస్తా మీదుగా బాణాసంచాలు కాల్చుకుంటూ పెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతోఉండాలని,సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని అందరి ఆరోగ్యం చల్లగా కాపాడాలని, పెద్దపెల్లి లో జరిగే వాణిజ్య వ్యాపార సంస్థలు బాగుండాలని ముత్యాల పోచమ్మ తల్లిని వేడుకున్నారు.

# వేంపల్లి లో ఘనంగామెట్టు సాయికుమార్ జన్మదిన వేడుకలు



**మల్లాపూర్ జూలై 20 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫిషర్మెన్ మండల అధ్యక్షులు రొడ్డ రాజు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు చేసారు. గంగపుత్రుల అభివృద్ధికి సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేస్తున్నాడని కొనియాడారు. కార్యక్రమం లో రొడ్డ దేవాన్ష్, రిశ్వంత్, సంఘ పెద్ద మనుషులు,లచ్చన్న, గంగరాజం రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# చెరుకు రైతన్నల హక్కులను సాధిస్తాం

**మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు**



**మల్లాపూర్ జూలై 20 (తెలంగాణ పత్రిక):** మల్లాపూర్ మండలంలోని గత కొంత కాలంగా నిరాదరణకు గురైన చక్కెర ఫ్యాక్టరీని వెంటనే ఎన్నికల్లో ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం తెరవాలని మల్లాపూర్ సోమేశ్వర కొండ కింద నుండి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా చక్కెర ఫ్యాక్టరీ వద్ద నిర్వహిం చిన సభలో మాట్లాడుతూ చక్కెర ఫ్యాక్టరీ ని పునరుద్ధరించేకుంటే జిల్లావ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తాం అన్నారు. సత్వరమే రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్

**వేములవాడ జూలై 20 తెలంగాణ దినపత్రిక :** వేములవాడ భీమేశ్వర ఆలయంలో 3 కోట్ల 44 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, పాల్గొన్న ఈఓ రాదాబాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు , వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ అధికారులు...ప్రభుత్వ విప్ కామెంట్స్ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఆలయం, కోడెల మొక్కుల నిలయం, అత్యంత విశిష్ఠత కలిగిన దేవాలయం వేములవాడ రాజన్న ఆలయం..సీఎం రేవంత్ రెడ్డి,8 మంది మంత్రుల సమక్షంలో రాజన్న ఆలయ అభివృద్ధికి గత ఏడాది లో భూమి పూజ చేసుకున్నాం..అనేక రాష్ట్రాల నుండి వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నాం 2023 బడ్జెట్ లో 50 కోట్లు,24-25 బడ్జెట్ లో 100 కోట్లు రాజన్న ఆలయం,పట్టణ అభివృద్ధి కోసం కేటాయించారు.. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా డెవలప్ చేస్తాం ప్రభుత్వ సూచనలు సలహాలతో ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టాము..దానికి 47 కొట్లు కేటాయించడం జరిగింది..నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది .మొదటి దశలో లో 76 కోట్ల తో వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి చేస్తున్నము, శృంగేరి పీఠాధిపతుల, పరిరక్షణ కమిటీ వారి సల హాలు,సూచనలు, శాస్త్ర ప్రకారం అభివృద్ధి చేస్తున్నాం.. ఆలయ అభివృద్ధి విస్తరణకు ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి.ఆలయ విస్తీర్ణ సమయంలో వచ్చే భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రాచీన ఆలయమైన భీమేశ్వర ఆలయంలో





భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కూడా అభివృద్ధి చేస్తున్నాం.పురాతన కాలం నుండి రాజన్న ఆలయనికి తోడుగా భీమేశ్వర అలయం ఉంది..పురాణాల్లో చూసినట్లయితే శ్రీ రాజ రాజేశ్వర స్వామిని ఇంద్రుడు, శ్రీరాముడు, పంచ పాండవులు వచ్చి దర్శనం చేసుకుని భీమేశ్వర ఆలయంలో వారు పూజలు చేసినట్లుగా ఉంది..భీమేశ్వర ఆలయాన్ని కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం..రాజన్న ఆలయ విస్తరణ జరుగుతున్న సమయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో క్యూలైన్ల నిర్మాణం అభిషేక మండపాలు కళ్యాణ మండపాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్ననం.3 కోట్ల 44 లక్షలతో భీమేశ్వర ఆలయంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశాం,పనులు నెలరోజుల్లో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశాము..భీమేశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..భీమేశ్వర స్వామి రాజన్న ఆశీస్సులు తీసుకొని నేడు శంకుస్థాపన చేశాం..వీలైనంత తొందరగా రాజన్న ఆలయ విస్తరణ చేపట్టి పనులు పూర్తి చేసి రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం..రాజన్న భక్తులు, పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న ఆలయ విస్తరణ అభివృద్ధి తొందరలోనే మీ అందరి సహాయ సహకారాలతో పూర్తి చేస్తాం..వేములవాడ పట్టణ రాజన్న ఆలయ అభివృద్ధి సమాంతరంగా చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది..35 కోట్ల తో అన్నదాన సత్రం నిర్మాణం కోసం టెండర్లు పూర్తి అయ్యాయి,వేములవాడ రాజన్న ఆలయంలో 76 కోట్ల చేపట్ట బోయే అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయ్యాయి..ప్రస్తుతం 150 కోట్లతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం..వచ్చే బడ్జెట్ లో కూడా నిధులు కేటాయింప చేసుకుని దశలవారీగా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందాం.. అందరి ఆలోచనలకు అనుగుణంగానే రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి ఉంటుంది..రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ చేసే సమయంలో రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది..రాజన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

# కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంతన్న పాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణి

**10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు.**
**కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, బీమా సౌకర్యం పాల్పిస్తున్నాం.**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**









**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 20 ( తెలంగాణ పత్రిక ) :** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు తదుపరి ఇందిరమ్మ గృహాలకు భూమి పూజలు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు ప్రొసీడింగ్స్ పట్టా పత్రాలను అందజేశారు.ముందుగా స్వర్గీయ గర్రెపల్లి పురుషోత్తం విగ్రహానికి ఎమ్మెల్యే విజయరమణ రావు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గర్రెపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం జరిగిందని రైతన్నలకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500 ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి 10 సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటివరకు నెరవేర్చమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం గ్రామాలలో మానేరు పరివాగ ప్రాంతం నుండి ఇసుక, మట్టిని అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను లారీల ద్వారా విక్రయించకుండా కేవలం గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు సరఫరా చేసే విధంగా సౌకర్యాన్ని కల్పించామని ప్రజలకు విడతల వారీగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని అలాగే గత బి. ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వడ్లు తరుగు పేరిట దోపిడి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతు బీమా రైతు భరోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తాను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయంలోనైనా ప్రజల కోసమే సేవ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గర్రెపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని రాబోవు రోజులలో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామని గతంలో మహిళ గ్రూపులకు కొనసాగించిన పావలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించిన వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో 4521 మహిళా సంఘాలకు 4 కోట్ల 94 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల కింద పంపిణి చేస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు, 514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు ఇప్పటి వరకు పంపిణి చేసినట్లు తెలిపారు అలాగే ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరమునర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా ఆషాడ మాస బోనాల పండుగ ఉత్సవాలు

**అమ్మవారికి అరకిలో వెండి కిరీటం సమర్పించిన కట్ట మైసమ్మ ఆలయ గౌరవ అధ్యక్షులు వర్త్య విఠల్ నాయక్**





**తాండూర్ జులై 20( తెలంగాణ పత్రిక) :** ఆషాడ మాస బోనాల పండుగ పురస్కరించుకొని తాండూర్ పట్టణంలో ఆదర్శనగర్ లోని వెలసిన శ్రీ మాత కట్ట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మాజీ తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ ఆధ్వర్యంలో వైభవంగా ఆషాడ బోనాల పండుగ ఉత్సవాలు జరిగాయి. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... గత ఏడాది ఇచ్చిన మాట ప్రకారమే శ్రీ మాత కట్ట మైసమ్మ అమ్మవారికి అరకిలో వెండి కిరీటం అందించడం జరిగిందన్నారు. తాండూర్ నియోజకవర్గం ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, సకాలంలో వర్షాలు పడి కర్షకులు పసిడి పంటలు పండించేందుకు అమ్మవారి దయ చూపాలని తెలిపారు. రానున్న రోజుల్లో తాండూర్ నియోజకవర్గ ప్రజలు వ్యాపార రంగంలో అంచలంచెలుగా ఎదిగేందుకు , వైద్య, విద్య రంగంలో రాణించేందుకు తాండూర్ నియోజకవర్గ యువతకు అమ్మవారు దీవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు జంగం చంద్రకాంత్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు అంజయ్య, వేణుగోపాల్, సుధాకర్, నవీన్, పట్నం రమేష్, ప్రకాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి కర్ర పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు





**పెద్దపల్లి,ప్రతినిధి 20 ( తెలంగాణ పత్రిక ) :** పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఏర్పాటు చేసే భారీ మట్టి గణపతి ప్రతిష్టాపనలో భాగంగా ఆదివారం రోజున ఛత్రపతి యువసేన సభ్యులతో స్థానిక నాయకులతో కలిసి గణనాథుని మండపం కర్ర పూజ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పాల్గొని పూజలునిర్వహించారు.అనంతరం ఛత్రపతి యువసేన సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావునిసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి యువసేన సభ్యులు,మాజీ కౌన్సిలర్లు,పట్టణ వ్యాపారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


# వాంకిడి గ్రామ పంచాయతీలో నిధుల "పంచాయితీ"

**ముప్పై లక్షల నుంచి నలభై లక్షల వరకు నిధుల గోల్ మాల్**
**పంచాయితీలో చేయని పనులకు, చేసినట్లు బిల్లులు సృష్టించి,నిధులు స్వాహా చేసిన అప్పటి పంచాయితి పాలకులు**

**వాంకిడి జూలై 20 (తెలంగాణ పత్రిక):-** కొమురం భీం జిల్లా వాంకిడి మండలం లోని వాంకిడి గ్రామపంచాయతీ లో నిధుల గోల్ మాల్ ఒక్కసారిగా మండలం లో చర్చనీయాంశంగా మారింది. 2019 నుంచి 2024 వరకు పదవీ లో ఉన్నా గత పంచాయితి పాలకులు వాంకిడి , ఆకిని మరియు వాంకిడి (ఖుర్ద్) లో ఇసుక పనులు చేసినట్లు గ్రామ పంచాయతీ నిర్వహణ, కార్మికుల కు దుస్తులు, ట్రాక్టర్ నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ , మోరిలా నిర్మాణం,గ్రామాలకు పైప్ లైన్ నిర్మాణం మరియు వాటి బాగు కోసం వంటి అనేక రకాల బిల్లులను తాత్కాలిక కార్మికుల బ్యాంకులో జమ చేశారు. ఆ తరువాత నిధులను పాలకులు లేపుకొని ఎవరికి గుట్టు చప్పుడు కాకుండా ఆ నిధులను పక్క దారి పట్టించి నట్లు సదరు పాలకులపై అనుమానం కలుగు తున్నది.గ్రామ పంచాయతీకి చెందిన నిధులు జమ చేసిన విషయమై కార్మికులను వివరణ కోరగా, అప్పటి గ్రామ పంచాయతీ పాలకులు ఆ నగదును ఇవ్వకుంటే విధుల నుంచి తొలగిస్తామంటూ బెదిరించారని,అనంతరం జమ చేసిన నగదు ను బ్యాంక్ నుంచి తీసి అప్పటి పాలకులకు అప్పుడే ఇచ్చామని, గ్రామ పంచాయతీ తాత్కాలిక కార్మికులైన వడ్లూరి ప్రభాకర్ మరియు మడావి మిథున్ తెలిపారు.సమగ్ర విచారణ చేపట్టాలి పంచాయతీలో అభివృద్ధి చేయకుండా చేసినట్టు ,దొంగ బిల్లులు సృష్టించి కార్మికుల ఖాతాలో గ్రామ పంచాయతీ నిధులు జమ చేసి, అభివృద్ధి చేయకుండానే పాలకులు నిధులను స్వంత ప్రయోజనాలకు వాడుకున్నారు.ఎప్పటి నుంచో పాలకులు అవినీతి, అక్రమాలకు పాల్పడడం తోనే వాంకిడి వార సంత (అంగడి)ఇంకా అభివృద్ధి కి నోచుకోలేదని, సంతలో కనీస సౌకర్యాలు రోడ్డు ,షెడ్లు లేవు అని,వర్షపు నీటిలో బురద రోడ్డుపై కూరగాయలు, పండ్లు ,మరియు ఇతర వస్తువులు విక్రయిస్తున్నారని పాలకుల మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ , బ్యాంక్ నుంచి నగదు తీసి ఇవ్వకుంటే కార్మికులను బెదిరించి భయ భ్రాంతులకు గురి చేసి, వారి ఖాతా నుంచి నగదు తీసుకున్నారని డి. వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మాజీ పంచాయతీ పాలకులపై ఆరోపణలు చేశారు.దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి గత పాలకుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని, పంచాయతీ నిధులను ముక్కు పిండి తిరిగి వసూలు చేయాలని, అదేవిధంగా కేసు నమోదు చేసి శిక్ష పడేటట్లు చూడాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి సిపిఎం జిల్లా నాయకులు గొడిసెల కార్తీక్ మరియు మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ దుర్గం జిల్లా పంచాయితి అధికారులను డిమాండ్ చేశారు.






# జల పుష్పాల చెరువులో కోడి వ్యర్థాలు!

**చేపల ఆహారం కోసమా! లేక పంతం కోసమా!**
**నాలుగు నెలలగా చెరువు పై రెండు గ్రామాల సభ్యులు కొట్లాట ?**
**ఇరిగేషన్ శాఖ పెట్టిన కుంపటే గిరిజనులకు శాపమా!**
**అర్ధరాత్రి చేసిన ఘనకార్యంతో చెరువంత దుర్వాసనా !**
**మాకేమీ తెలియదంటూ మాట దాటేస్తున్న కాపలాదారులు**
**తక్షణమే విచారించి దోషులు తేల్చాలంటున్న గ్రామస్తులు!**





**అశ్వారావుపేట జూలై 20 (తెలంగాణ పత్రిక):**రెండు గిరిజన గ్రామాల మధ్య ఓ శాఖ పెట్టిన కుంపటం వల్ల గత నాలుగు నెలలుగా కొట్లాటకు దారి తీసిన ఘటన మండలంలో సంచలనం సృష్టిస్తుంది అంతేకాకుండా జల పుష్పాల చెరువులలో అర్ధరాత్రి కొందరు మృత్యువాత పడిన కోళ్లను సైతం పడేయటం దుర్వాసన వెదజల్లటం కాపలా ఉన్నదారులు మాత్రం మాకేమీ తెలియదంటూ మాట దాటేస్తున్న విధానం గ్రామంలో సంచలన సృష్టిస్తుంది తక్షణమే విచారించి దోషులను తేల్చాలంటూ కొందరు గిరిజ గ్రామస్తులు సైతం మండిపడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం నుండి నారాయణపురం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న చేపల చెరువులో అర్ధరాత్రి కొందరు మృత్యువాత పడిన కోళ్ళను వేయటంతో జల పుష్పాలు సైతం కలుషితం అవుతున్నాయని మాంసపు ప్రియులు మండిపడుతున్నారు గ్రామంలోని ఆసుపాక వినాయకపురం, దబ్బతోగు. వంటి గ్రామాల్లోని కొందరు గిరిజన యువకులు గత కొన్నేళ్లుగా సొసైటీ గా ఏర్పడి చేపల పెంపకాన్ని ప్రారంభించడం జరిగింది ఇటువంటి సందర్భంలో మత్స్యశాఖ సంబంధించిన కొందరు అధికారులు గ్రామాలలో గిరిజనుల మధ్య తగాదాలను సృష్టించి సొసైటీ తరఫు నుండి తమకు నచ్చిన వారికి అర్హత గుర్తించి వారికి వారిని మాత్రమే ఎంపిక చేసి ప్రభుత్వ గుర్తింపు కార్డును మందూరు చేయటం తో కొందరు గిరిజనులు దానిని వ్యతిరేకించడం అటువంటి సందర్భంలో మత్స్యశాఖ సంబంధించిన అధికారులు సైతం కార్డులను తిరిగి తీసుకోవడం మూడు గ్రామాల ప్రజలు ఆగ్రహించటం వంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ శనివారం రాత్రి కొందరు దుండగులు ఇటువంటి ఘాతకానికి పాల్పడ్డారని గ్రామస్తులు వివరిస్తున్నారు.




**ఆసుపాక రెవెన్యూలో తేలని వివాదాలు చిచ్చే కారణం!**

వినాయకపురం గ్రామానికి అతి సమీపంలో ఉన్న చేపల చెరువు రెవెన్యూ మాత్రం ఆసుపాక పరిధిలోను చూపించటం గ్రామా ల్లోని గొడవలకు దారి తీసే పరిస్థితి ఏర్పడుతుంది ఇటువంటి చెరువుల్లో ఏళ్ల తరబడి జల పుష్పాలపై ఆధారపడి జీవన కొనసాగిస్తున్న కొందరు గిరిజనుల మధ్య అధికారులు గొడవలు రేపే వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని మరికొందరు రాజకీ యం చేయడం వల్ల మాది మాది అంటూ కొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని గిరిజన యువకులు సైతం మండిపడుతున్నారు.

**కాపలాలుదారు ఉన్న తెలియదంటూ సమాధానం**

గ్రామ సమీపంలోని చెరువులో ఉండటం అటువంటి వాటిలో మృత్యువాత పడిన కోళ్లను వదలటం వంటి పనిని ఎవరు చేశారని కొందరు స్థానికులు కాపలాదారులుగా ఉన్న ఆసుపాక గ్రామానికి చెందిన గిరిజనులు నిలదీసినప్పటికీ మాకు తెలియదంటూ సమాధానం చెప్పడం కోసం మెరుపుగా మారింది నిజానికి చెరువు వద్ద కాపలా ఉంటున్న వారే ఇటువంటి అగత్యానికి పాల్పడ్డారా! లేక స్థానిక కోళ్ల ఫారం నుండి వీటిని చెరువులోకి వదిలేసారా! అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయని గ్రామస్తులు ఆరా తీస్తున్నారు.

**తక్షణమే విచారించి నేరస్తులపై చర్యలు చేపట్టాలి గిరిజన సంఘాలు**

పచ్చని పల్లెలోని ఉన్న చెరువుల్లో ఇటువంటి పనులు చేసిన వారి పై తక్షణమే విచారించి నేరస్తులపై చర్యలు చేపట్టాలని గిరిజన సంఘాలు మరియు సొసైటీ సభ్యులు సైతం సంబంధిత అధికా రులను కోరుతున్నారు మృత్యువాత పడిన కోళ్లను పడేయటం వెనక భారీ కుట్ర ఉందని చెరువులోని చేపలను కొందరు విక్ర యించేందుకు ఇటువంటి పనులు చేపట్టారా! అన్న సందేహాలు సైతం వ్యక్తం అవుతున్నాయని రెండు గ్రామాల మధ్యన చెరువు ఉండటం పశువుల సైతం దాహం తీర్చేది కావటం ఇటువంటి పనులు వల్ల జంతువుల సైతం నీటిని సేకరించలేకపోతున్నాయని దీనివల్ల మృత్యువాత పడే ప్రమాదం పొంచి ఉందని ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు అందించాలంటూ వినాయకపురం నారాయణపురం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# వికలాంగుల పోరాట సమితి కన్వీనర్ గా కేథీరెడ్డి లక్ష్మ రెడ్డి నియామకం

**ఇల్లంతకుంట జూలై 20 తెలంగాణ పత్రిక :**ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో నూతనంగా వికలాంగుల కమిటీ నిర్వహించగా సోమవారం పేట గ్రామానికి చెందిన కేథీరెడ్డి లక్ష్మ రెడ్డి వికలాంగుల పోరాట సమితి కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి పుట్ట రవి,ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మ రెడ్డి మాట్లాడు తూ 200 రూపాయలు ఉన్న పెన్షన్ 2000 రూపాయలు వరకు రావడం 500 రూపాయలు ఉన్న వికలాంగులకు పెన్షన్



4000 రూపాయలు పెన్షన్ రావడం కేవలం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ తోనే సాధ్యమయింది అని అన్నారు. ఈ నెల. 27 వ తేదీన జరగబోయే ఆసరా పెన్షన్ దారుల సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కు వస్తున్న మంద కృష్ణ మాదిగ సభను విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీ ఎస్ మండల ఉపాధ్యక్షులు. కాసుపాక సురేష్ , సీనియర్ నాయకులు ఫసుల వెంకట్, మార్కెట్ కమిటీ సభ్యులు మచ్చ రాజేశం,లక్ష్మణ్, మంజుల, లావణ్య, రాజయ్య , బీడీ కార్మికులు, పెన్షన్ దారుల పాల్గొన్నారు.

# బెహన్ మాయావతి స్ఫూర్తితో మహిళలు రాజకీయాలు చేయాలి

**మహిళలకు రాజ్యాధికారంలో సమాన వాటా కల్పించే బీ ఎస్ పీ పార్టీకి అధికారం ఇవ్వాలి**
**మాయమాటలతో మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు**
**ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో చిత్తుగా ఓడిద్దా**
**బీ ఎస్ పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గా భవాని**



**చర్ల జులై 20(తెలంగాణ పత్రిక):**చర్ల మండల పరిధిలో ఉన్న సత్యనారాయణపురం గ్రామంలో ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీ సెక్టార్ సమావేశం చర్ల మండలం కార్యదర్శి సామల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బీ ఎస్ పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి మహిళల ఓట్లు దండుకొని, రాజ్యంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి ఇంతకాలం అవుతున్న ఇప్పటివరకు ఆ హామీలను నెరవేర్చిన పరిస్థితి లేదని విమర్శించారు. కళ్యాణ్ లక్ష్మితో పాటు, తులం బంగారం, స్కూటీలు, ప్రతి మహిళకు రూ 2,500 లు ఆర్థిక సహకారం అందిస్తామని, పింఛన్లు రూ 4,000 లు, వికలాంగు పింఛన్లు రూ 6,000 లకు పెంచుతామని, రు 500 లకే గ్యాస్, నిరుద్యోగ భృతి కల్పిస్తామని, ఇలా ఎన్నో కబుర్లు చెప్పారని ఇప్పటివరకు వాటిని నెరవేర్చిన పరిస్థితి లేదని అన్నారు. చేతగానప్పుడు హామీలు ఇవ్వడం దేనికని విమర్శించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు తోడు దొంగలని, నిజాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. బెహన్ జి మాయావతి స్ఫూర్తితోటి మహిళలు రాజకీయాలలో శక్తివంతంగా పాల్గొనాలని, అన్నింటిలో రాజ్యాధికారంలో సమాన వాటా కోసం ఉద్యమించాలన్నారు. మహిళా సాధికారత కోసం పనిచేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీకి మహిళలు, మేధావులు, విద్యావంతులు, ప్రముఖులు తమ ఓట్ల ద్వారా అధికారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు గోగీకార్ రామ్ లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, పార్టీ మండల కోశాధికారి చెన్నం మోహన్, పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, పార్టీ సెక్టార్ నాయకులు పర్షిక త్రిమూర్తులు అమరవాది యశోద రెడ్డి, వాసం మోహన్, పాయం రవి, అలవాల రవి పాల్గొన్నారు.

# రోడ్లు గుంతలాయే రైతన్నలకు తిప్పలాయే



**కోదాడ : జూలై 20:**కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామస్తుల రైతులకు గుడి బండ గ్రామ బొడ్రాయి సెంటర్ నుంచి అడ్లూరు కాలనీకి వెళ్లే రోడ్డు మార్గాన గుడిబండ గ్రామస్తుల రైతులు పొలాలకు వెళ్లాలంటే దారిలో గుంతలు, రాళ్లు, బురద వల్ల ఆ దారి గుండా రైతులు పొలాలకు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి కావున అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు వేయించి రైతులకు న్యాయం చేయాలని నిరసన తెలిపిన రైతులు కుక్క దప్పు సైదులు, ఇర్ల అప్పి రెడ్డి, చింత సత్యనారాయణ రెడ్డి, నూక తోటి శ్రీను, కుక్కడపు తిరుమలు, ఇర్ల నవరత్నం రెడ్డి, ఇర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ కే రఫీ లు పాల్గొని రోడ్డు వేయించాలని కోరారు.

# మండల స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 20:**కథలాపూర్ మండలంలోని 18 గ్రామాల స్వర్ణఖర సంఘ సభ్యులు ఆదివారం రోజున మండల కేంద్రంలోని శు క్రవారం దేవాలయం దగ్గర మండల స్వర్ణకార సంఘం ఎన్నిక నిర్వహించగా నూతన అధ్యక్షునిగా ధర్మపురి జలంధర్, ఉపాధ్యక్షులుగా ఉరుమల కృష్ణమాచారి ప్రధాన కార్యదర్శి వేగ్గర్యపు మనోహర్, క్యాషియర్ ఉరుమళ్ళ కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా శ్రీరాముల ప్రకాష్, కార్యవర్గ సభ్యులు దుర్సెట్టి కర్ణాకర్,బెజ్జరపు ఆంజనేయులు (శివరాం ), ఇందూరు ప్రతాప్, వేగ్యారపు ఆంజనేయులు,బెజ్జరపు నరేష్, మండల కుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం



**కోదాడ : జూలై 20:**కోదాడ పట్టణంలోని 22 వ వార్డు మాజీ కౌన్సిలర్ కోట మధు ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసేషియన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఏబీఎన్ ఛానల్ ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ప్రత్యకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు దొంగరి సుధాకర్ ,గుండు శ్రీనివాస్ ,రాజు ,మాధవరావు ,షేక్ ఇస్మాయిల్ ,పెద్దోజు వీరచారి , బొడ్డుపల్లి శ్రీనివాస్ చారి ,యూత్ పెద్దలు శ్రీరామ్ రవికుమార్,కొత్తపల్లి రవి, రాచకొండ సత్యం,బొర్రా వంశీ నాని,అప్పికట్ల ఉపేందర్,తరుణ్ రెడ్డి,జయ కృష్ణ ,రాక్ స్టార్ యూత్ టీమ్ దినేష్,దీపక్,సిద్దు, బాలసాయి,సాయి,నితిన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి మండల అధ్యక్షుడు సొన సత్యనారాయణ



**చిన్నశంకరంపేట జులై 20 (తెలంగాణ పత్రిక):** చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈ చేరికలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొన సత్య నారాయణ ఆధ్వర్యం ాలో జరగగా, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నా రు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నునావత్ నర్సింలు, ఉపాధ్యక్షులుగా మాద యాదగిరి, ముత్తిగల నవీన్, సెక్రెటరీగా ముత్తిగల రామచంద్రం, సోషల్ మీడియా కోఆర్డినేటర్లుగా సంజీవులు, రాములు, సత్యం, స్వామి లను ఎన్నుకోవడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొన సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన గ్రామ కమిటీకి సూచించారు.

# ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకు కృతజ్ఞతలు దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి





**కోదాడ : జూలై 20:**కోదాడ మండలం గణపవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయానికి 15 లక్షల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లకు మరియు యాగశాల కు త్వరలో టెండర్ ప్రక్రియ రానున్నది కావున దేవాలయం అభివృద్ధికి మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మరియు దేవాలయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ లకు కృతజ్ఞతలు తెలియజేసిన గణపవరం గ్రామ వరవర రంగనాయక దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు కోదాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతా రామిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ చిట్టా రామిరెడ్డి మాజీ ఎంపీటీసీ సుమన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాబి శెట్టి నాగప్రసాద్, మాజీ దేవాలయ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, మాజీ వార్డు సభ్యులు కాసాని సత్యం, కొండా నరసింహారావు, కాసాని శ్రీను, బండి సత్యం, బల్గూరి దుర్గయ్య, ఆలయ ధర్మకర్తలు కంప సాటి నాగరాజు, సాయిని సీతయ్య, ఉల్లినాగలక్ష్మి భర్త వీరబాబు, బల్గూరి సైదులు కుక్క దప్పు గురవయ్య లింగంపల్లి బిక్షం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంపీ నిధులతో బోర్లు వేసిన బిజెపి నాయకులు





**గంగాధర (తెలంగాణ పత్రిక జులై 20)** గంగాధర మండలం లోని రెండు గ్రామాలు కురిక్యాల ,గర్షకుర్తి గ్రామం లో పోచమ్మ ఆలయం వద్ద భక్తులకు సౌకర్యం కోసం బిజెపి కార్యకర్తలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెల్లి ఎంపీ నిధులతో గర్షకుర్తి, కురిక్యాల రెండు గ్రామాలలో బోర్లు వేశారు దీనికి రెండు గ్రామ ప్రజలు చాలా ఆనందం వ్యక్తం చేశారు, గ్రామ ప్రజలు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజలా ప్రశాంత్, కరీంనగర్ సౌత్ జోన్ ఉపాధ్యక్షుడు కొడిత్యాల సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, శక్తి కేంద్రం ఇంచార్జి ఆంజనేయులు దాసరి,బూత్ అధ్యక్షులు కొలిపక తిరుపతి,రేణికుంట శ్రీనివాస్,రపాల సుభాష్,మిట్టపెల్లి వెంకటేష్,నాయకులు రేణికుంట పర్శరం, చిందము ఆంజనేయులు, దాసరి రాజు, పోచమ్మ గుడి అధ్యక్షుడు దాది మోహన్, చింధం ఆంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి....

**మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధి బోనాల పండుగ సందర్భంగా నిజాంపేట్ లోని వివిధ అమ్మవారి దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్. ఈ సందర్భంగా నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ ముత్యాలమ్మ తల్లి, ఇందిరమ్మ కాలనీ ఫేస్-3, ఇందిరమ్మ కాలనీ ఫేస్-1, రాజీవ్ గృహకల్ప, సాయి నగర్ వివిధ ఆలయాలను దర్శించుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయ వల్ల ప్రజలంతా సురక్షితంగా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** ఆషాడ మాస బోనాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ ఏ లో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, సింగారం మల్లేష్, నరేష్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్, సతీష్ గౌడ్, మల్లారెడ్డి, రమణ, మహేష్ ,సిద్ధులు, బ్రహ్మచారి బాలయ్య, రమేష్ గౌడ్ మంజునాథ్,ఆలయ కమిటీ సభ్యులు బస్తీ వాసులు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గుడిహత్నూర్ మాజీ ఉప సర్పంచ్ సిద్దార ససనే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 20 :-**ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని గుడిహత్నూర్ మండల కేంద్ర తాజా మాజీ ఉప సర్పంచ్ సిద్దార్థ ససనే జన్మదిన సందర్భంగా ఈరోజు నెరడిగొండ నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ జాధవ్, గజానంద్, రాహుల్ ముండే, గౌస్, కేంద్రే మాధవ్, తదితరులు ఉన్నారుద

# బోనాల పండుగ సందర్భంగా వివిధ అమ్మవారి దేవాలయలను దర్శించుకున్న

**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లా పూర్:** కత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బోనాల పండుగ సందర్భంగా నిజాంపేట్, బాచుపల్లి లోని వివిధ అమ్మవారి దేవాలయాలకు హాజరై ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వరగాని వాసు, హరీష్, పి రమేష్, నారాయణ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, మురళీ కృష్ణ, దాసరి మహేష్, ప్రశాంత్ రెడ్డి, ఏవీ రెడ్డి, శివ, ఆది రెడ్డి, వేణు, విజయ్, వీరబాబు పాల్గొన్నారు.

# మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు**





**అశ్వారావుపేట జూలై 20 (తెలంగాణ పత్రిక):**అశ్వారావుపేట: మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు అన్నారు. అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం కాలనిలో సుమారు 40 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల అంటే సుమారు 2సం.కావస్తున్న మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదని తులం బంగారం ఊసే లేదని కెసిఆర్ కిట్, న్యూట్రీషియన్ కిట్లను శాశ్వతంగా ఆపేసి ఎంతో మందికి అన్యాయం చేశారని కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నేను వెళ్ళి ఏది అడిగినా వెంటనే మంజూరు చేసి ఇచ్చారని అందులో భాగంగానే అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, సెంటర్, ఆర్టీవో ఆఫీస్, డిగ్రీ కళాశాల, సెంట్రల్ లైటింగ్, దమ్మపేటలో కోర్టు, సెంట్రల్ లైటింగ్ , 10 పడకల ఆసుపత్రి భవనం, ములకలపల్లిలో సెంట్రల్ లైటింగ్, పీహెచ్ భవనం, అనేక బ్రిడ్జిలు, అన్నపురెడ్డిపల్లిలో సెంట్రల్ లైటింగ్ ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో అభివృద్ధి పనులు ఉన్నాయని అధికారంలోకి వచ్చి 18నెలలు అవుతున్నా మీరు చేసింది ఏంటో ఒక్కటైనా చెప్పాలని చెప్పకపోగా ఇటీవలే అశ్వారావుపేట వచ్చిన మంత్రి సైతం సెంట్రల్ లైటింగ్ పనులు వారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అబద్ధాలు చెప్పడం విడ్డూరంగా ఉందని 18నెలల అవుతున్న ఆ పనులు చేపించలేని కాంగ్రెస్ ఇలా అబద్ధాలు చెప్పడం వారి విజ్ఞతకే ఆది వదిలేస్తున్నానని దుమ్ము ధూళితో అశ్వారావుపేట ప్రజలు నరకం చూస్తున్నారని కాంగ్రెస్ నీ ఎందుకు గెలిపించాంరా బాబు అని తలలు పట్టుకుంటు న్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంలో అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా 26వేల ఎకరాలకు పోడు భూమి పట్టాలు ఎకరానికి 5000/- రూ రైతు బంధు జమ చేసి ఇచ్చామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఎకరాలకు పోడు భూమి పట్టాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.గత పది సం.లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని 2021 లో కూడా నూతన రేషన్ కార్డులను బీఆర్ఎస్ పార్టీ ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే ఒక సమావేశంలో మా నాయకులకు సవాలు విసిరితే ఆ సవాలును స్వీకరించిన కెటిఆర్ చర్చించడానికి వస్తె సవాలు చేసిన ముఖ్యమంత్రి రాకుండా ఆగమేఘాల మీద డిల్లీ పారిపోయారని యువకుల నుంచి వృద్ధుల వరకు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని వారందరూ కూడా మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని ఎదురు చూస్తున్నారని.అందులో భాగంగానే నేడు 40కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారని ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో ఇంకా చాలా మంది వస్తారని త్వరలో అన్ని గ్రామాల్లో పర్యటనలు సమావేశాలు పెడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు,మోహన్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఫణీంద్ర,కాసాని చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ,జె శ్రీరామ్ మూర్తి,మాజీ సర్పంచ్ లు నారం రాజ్ శేఖర్,నరం రాధ,మోటూరి మోహన్,గణేష్,దుర్గారావు,తాళం సూరి,నక్క రాంబాబు,ధర్మ, చిప్పనపల్లి శ్రీను,వెంకన్న,చిన్నబ్బాయి,దేరంగుల శ్రీను,తగరం హరి,అమీర్ తదితరులు ఉన్నారు.

# నెరవేరిన రేషన్ కార్డుల కళ...హార్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

**ముస్తాబాద్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి**

**గత 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం**

**2 సంవత్సరాల కాలంలోనే రేషన్ కార్డులు పంపిణి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**







**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 20(తెలంగాణ పత్రిక):**ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో ఏఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని,కానీ వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ% అని అన్నారు.రేషన్ కార్డు అనేది కేవలం పేద మధ్యతరగతి పేద బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని,అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు.మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా జిల్లా కలెక్టర్,ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుందని అన్నారు.అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో,డిసిఎస్ఓ, ఏసిఎస్ఓ, స్థానిక ఎమ్మార్వో,ఎంపీడీఓ మార్కెట్ కమిటీ చైర్మన్,సెస్ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ పరిధి పార్టీ నాయకులు, ప్రజల ప్రత్యేక ఆహ్వానాల మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆషాఢ బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పలు డివిజన్, కాలనీలలో ఘనంగా జరిగిన ఆషాడ మాస బోనాల పండుగలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య శివశక్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలు విక్షించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించారని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గం ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, కాలనీవాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 29వ ఆవిర్భావ దినోత్సవాని విజయవంతం చేయాలి

**మండల అధ్యక్షుడు ఉండాడి ఆంజనేయులు.**



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 3 న హైదరాబాదులోని బాగు లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవానికి వలిగొండ మండలం నుండి ఎరుకల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎరుకల హక్కుల పోరాట సమితి వలిగొండ మండల అధ్యక్షుడు ఉండాడి ఆంజనేయులు కోరారు ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో ఎరుకల సంఘం నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ఎరుకల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అయినప్పటికీ అనేక పోరాటాలు నిర్వహించి కొన్ని సాధించుకోవడం జరిగిందని ఇంకా కూడా తాము సాధించుకోవాల్సి నవి ఎన్నో ఉన్నాయని ఆయన అన్నారు ఐక్య ఉద్యమాలతో సమస్యలపై నిరంతరం పోరాడి సాధించుకున్నప్పటికీ ఇంకా ఎరుకల తెగ ప్రజలకు విద్య ఉద్యోగ సంక్షేమ ఆర్థిక రాజకీయ రంగాలలో జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయం కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసి తెగల సామాజిక ఉద్యమాల చరిత్రలో మొదటిసారిగా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిందని అప్పటినుండి లక్షలాదిమంది ఎరుకల తెగల ప్రజలతో చలో అసెంబ్లీ చలో హైదరాబాద్ చలో కలెక్టరేట్ లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు తెలంగాణ ఉద్యమంలో కూడా ఎరుకల సంఘం ముందు డి మద్దతు తెలిపిందని అయినప్పటికీ బి ఆర్ ఎస్ తమ సమస్యలపై స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచలేదు కానీ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నామని ఉన్నత చదువులకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అప్పటి ప్రభుత్వం ప్రకటించిందని నిజంగా ఇది హాస్యాస్పద మనీ ఎరుకల హక్కుల పోరాట సమితి రిజర్వేషన్ల పెంపు కోసం అన్ని ఆదివాసి తెగల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేసి పది శాతం రిజర్వేషన్లు సాధించుకోవడం జరిగిందని అయినా తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల తెగల ప్రజల వృత్తులు ఉపాధి అవకాశాలు కోల్పోయి అడ్డ మీద కూలీలుగా ఎంగిలి ప్లేట్లు కడిగే వాళ్ళుగా మిగిలిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు దీంతో ఎరుకల జాతికి జరుగుతున్న సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయం కోసం ఆగస్టు 3 న హైదరాబాదులో జరుగు ఆవిర్భావ సదస్సుకు ఎరుకల జాతి విద్యావంతులు మేధావులు ఉద్యోగులు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అంజనేయులు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ఇన్చార్జి బొలుగుల నరసింహ జిల్లా మహిళా సమైక్య నాయకురాలు వలిగొండ మండల మహిళా అధ్యక్షురాలు బొలుగుల భాగ్య ఆ సంఘం నాయకులు ఉండాడి కృష్ణ కుమారస్వామి ఉండాడి సాయికుమార్ నరసింహ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కప్పతల్లి ఆటలు.. రోకలికి కప్పని కట్టి ఊరేగింపు

**మంచిర్యాల్ జిల్లా, ప్రతినిధి తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" జులై 20:** జన్నారం మండలంలోని దేవునిగూడా, కవ్వాల్, కమన్ పల్లి, చర్లపల్లి, కొత్తపేట్, పలు ప్రాంతాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని వేడుకుంటూ రోకలి బండకు కొత్త గుడ్డతో ఒక కప్పను కట్టి, దానిని రోకలిబండ మధ్యలో వేలాడదీసి, ఆ కప్పను పసుపు, కుంకుమలతో అలంకరించి ఊరేగించారు. ఆరుద్ర కార్తె ఆరంభమైన వాన జాడలేదు. రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లోకి ఎంట్రీ ఇచ్చినా వర్షాలు ముఖం చాటేస్తున్నాయి. వానలు లేక పంటసాగు సంక్షోభంలో చిక్కుకుంది. దీంతో రైతులు వాన దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు. వానలు కురవాలని ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా దేవతలను ఆరాధిస్తారు. ఒక్కోచోట కప్పలకు పెళ్లి చేస్తే, కొందరు వనాల్లో వంటలు చేసుకొని, బండ మీద భోజనం చేస్తూ అడవితల్లిని ఆరాధిస్తారు. అయితే ఈ ఏడాది ఇంకా వానజాడే లేకపోవడంతో నాటిన విత్తనాలు కాపాడుకోడానికి ఆశ్రయిస్తున్నామని, ఇలా కరువు సంభవించినప్పుడు గ్రామదేవతను పూజించి కప్పతల్లి ఆడితే సకాలంలో వర్షాలు



కురుస్తాయని,ఇది తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటినుంచి బిందెలలో నీళ్లు తీసుకొచ్చి గ్రామంలో ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆచారం తరతరాలుగా వస్తున్నదని, గతేడాది ఆరుద్ర కార్తె ప్రారంభమయ్యేనాటికి అందరూ పంటల సాగులో బిజీగా ఉన్నారు. గతంలో కరువు వచ్చినప్పుడు కూడా కప్పతల్లి ఆట ఆడడం వల్ల వర్షాలు కురిసాయని రైతులు తెలిపారు. ఇట్టి



కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు కొంతం సత్తన్న, ఉపాధ్యక్షులు దేవయ్య, నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఓడ్నల మల్లేష్, కార్యదర్శి బాపులు, మరియు గ్రామ పెద్దలు యూత్ అధ్యక్షులు ఓడ్నల రమేష్, సభ్యులు మచ్చ శ్రీకాంత్, పోకల భూమేష్, సాంబారి మల్లేష్, తిరుపతి, మహేష్, చంద్రయ్య, శివ, శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సల్లూరు మల్లేష్ ను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

**కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్.**

**వెల్గటూర్ జూలై 20(తెలంగాణ పత్రిక):** వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామంకు చెందిన దళిత యువకుడు సల్లూరి మల్లేశం ను అతి కిరాతకంగా హత్య చేసిన ఆధిపత్య కులాలకు చెందిన నిందితులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ డిమాండ్ చేశారు. కిషన్ రావు పేట గ్రామంలో ఆధిపత్య కులాల చేతులో హత్యకు గురైన సల్లూరి మల్లేశం కుటుంబాన్ని కెవిపిఎస్ రాష్ట్ర బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా తిప్పారపు సురేష్ మాట్లాడుతూ సల్లూరి మల్లేష్ ఉన్నత కులానికి చెందిన అమ్మాయి దళిత కుటుంబానికి చెందిన యువకుడు పెళ్లి చేసుకుంటున్నారని ఓర్వలేకనే అధిపతి కులానికి చెందిన అమ్మాయి తల్లిదండ్రులు కుటుంబ సభ్యు లు అతి కిరాతకంగా మాటు వేసి అతి క్రూరంగా సల్లూరి మల్లేష్ ను చంపారని అన్నారు. తమ బిడ్డ తక్కువ కులం వారిని ప్రేమించిందని పెళ్లి చేసుకుంటారని తమ పరువు పోతుందని సమాజంలో తలెత్తుకోలేమని అహంభావాన్ని అధిపత్యాన్ని



ప్రదర్శిస్తూ క్రూరంగా సల్లూరి మల్లేశం ను చంపారని అన్నారు. ఇలాంటి కుల దురహంకర హత్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కులాంతర వివాహాలకు ప్రత్యేక చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలోనే 10 కుల దురహంకార హత్యలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దళితులపై జరుగుతున్న కుల దురహంకర హత్యలను నిలువరించాలని డిమాండ్ చేశారు.




కుల దురాహంకార హత్యకు గురైన సల్లూరి మల్లేష్ కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కుటుంబ పోషణకు తక్షణమే ఆర్థిక సహాయం రాష్ట్రప్రభుత్వం ప్రకటించాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం. వ్యవసాయ భూమి. ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సల్లూరి మల్లేష్ ను హత్య చేసిన ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్ష పడే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు గంగచారి, మొగిలి, నరేష్,లు హత్యకు గురైన చల్లూరు మల్లేష్ తల్లిదండ్రులు చల్లూరి భూదమ్మ, రాజయ్య తదితరులు ఉన్నారు.

# అవొపా ఆర్యవైశ్య అఫీషిల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో మెరిట్ అవార్డ్స్

**జమ్మికుంట జూలై 20 (తెలంగాణ పత్రిక):** జమ్మికుంట అవొపా ఆర్యవైశ్య అఫీషిల్స్ అండ్ ప్రొఫెష నల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆకినపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక గీతా మందిర్ లో మెరిట్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జోనల్ జనరల్ సెక్రెట రీ అయిత ఈశ్వర్ ప్రసాద్, ఈ కార్యక్రమ ప్రధాన వక్త అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల ప్రెసిడెంట్ సుదర్శన్ పాల్గొన్నారు. ఇందులో పదవ తరగతి, ఇంటర్ ,ఇంజనీరింగ్ మరియు మెడికల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రస్తుత సమాజంలో విద్యతోనే గుర్తింపు వస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి చదువులో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరా లకు చేరాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జోనల్ నాయకులు బచ్చు రమేష్, జమ్మికుంట ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్ ,ఆర్థిక




కార్యదర్శి మంచాల రాంబాబు, మరియు సీనియర్ సభ్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, రావి కంటి సురేందర్,బాదం రమేష్ బాబు,బచ్చు శివకుమార్ మరియు హుజురాబాద్ అవొపా అధ్యక్షులు ఈశ్వరయ్య మరియుకార్యవర్గ సభ్యులు అయినటు



వంటి రావికంటి పవన్ కుమార్ తాడిశెట్టి సురేషు, వ్యాంసాని రమేషు,మాడూరి జగదీశ్వర్,తంగేళ్ల పెల్లి రాజ భాస్కర్, యాద శ్రీనివాస్,పుల్లూరి చంద్రశేఖర్,గోలి సాంబశివుడు,చెట్ల చంద్ర మౌళి,జిల్లా బాధ్యులు అయిత సుధాకర్,దేవునూరి సాంబయ్య మీడియా కన్వీనర్ భూపతి సంతోష్, అవొపా సభ్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి**

**జమ్మికుంట జూలై 20 (తెలంగాణ పత్రిక):** ప్రాణాంతక వ్యాధులు విపరీతంగా పెరుగుతున్న ఈ తరుణంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని, క్యాన్సర్ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారణ చేయవచ్చునని జమ్మికుంట కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్ బాబు, ముక్కా మౌనికలు ఆవేదన వ్యక్తం చేశారు. జన వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాచనపల్లి గ్రామంలో జమ్మికుంట శ్రీ కార్తికేయ




ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ చైతన్యవంతమైన మహిళ తలుచుకుంటే ఆహారమే ఔషధమని, వంటిల్లే వైద్యాలయం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ కోఆర్డినేటర్లు స్వాతి, ఆసియా, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ సాంబయ్య, శ్రీనాథ్ , అలేఖ్య, శృతి, మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతిరెడ్డి, బొలవెన ఎర్రయ్య మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఆర్ పి ఎస్.ఎం.ఎస్.పి మండల ఇంచార్జ్ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి**

**ధర్మసాగర్ జూలై 20 (తెలంగాణ పత్రిక):** ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కురుసపెల్లి కొమురయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇన్చార్జ్ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి విచ్చేసి మాట్లాడుతూ వృద్దులకు వితంతువులకు వికలాంగులకు దివ్యంగులకు పెన్షన్ పెంచకపోవడమంటే 50 లక్షలకు పైగా ఉన్న పేదలను దగా చేయడమే అని అన్నారు. పెన్షన్ దారుల బాధలు ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడడం లేదనీ కనీసం ప్రతిపక్షా పార్టీలకు కనబడడం లేదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పై ఇచ్చిన హామీని నెరవేర్చాలని తమ మేనిఫెస్టో ప్రకారమే వికలాంగులకు 6వేలు చేయూత పెన్షన్ దారులకు 4 వేలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు వృద్దులు వితంతువులు కురుసపల్లి కుమార్ విహెచ్పిఎస్ మండల నాయకులు కురుసపల్లి ఎల్లయ్య గంగారపు లక్ష్మయ్య కొలిపాక సుజాత కళ్ళేపెల్లి ఐలయ్య కురుసపెల్లి ఐలయ్య ఎండి కౌరినిషా పిట్టల రాజుఎర్ర లింగయ్య కొలిపాక బుచ్చయ్య కురుసపెల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశ్రీ పొలం పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ కె.వి.ఆర్ కాలనీలో ఆదివారం ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీ పొలం పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, మల్లేష్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు...

**పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** రంగారెడ్డి నగర్, చింతల్, సూరారం, పరిధి లో బోనాల పండుగ సందర్బం గా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భరత సింహారెడ్డి.సుభాష్ నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ, భవాని నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్, వాజపేయి



నగర్, సంజీవయ్య నగర్,గణేష్ నగర్, చింతల్, సుదర్శన్ రెడ్డి నగర్,జీడిమెట్ల,కుత్బుల్లాపూర్, జీడిమెట్ల గ్రామం,కృష్ణ నగర్‌లలో బోనాల పండుగ సందర్భంగా ఆలయాల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

# కవ్వాల్ లో ఘనంగా పోచమ్మ బోనాలు





**జన్నారం భోజనపు సురేందర్ జూలై 20 (తెలంగాణ పత్రిక):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలో పోచమ్మ అమ్మవారి బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా కవ్వాల్ గ్రామంలో ఇందూరు పోచమ్మ అమ్మవారికి భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్ళి, నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఊరంతా పండగ వాతావరణం నెలకొంది. ఇందూర్ పోచమ్మ ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి సంవత్సరం కవ్వాల్ లో ఇందూరు పోచమ్మ బోనాల పండగ వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఈ యొక్క బోనాల పండుగ ప్రజల సంక్షేమం, ఐక్యత,భక్తిని సూచిస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. అమ్మవారి కృపతో వర్షాలు విస్తారంగా కురిసి, పంటలు సమృద్ధిగా పండి, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో చిన్న పిల్లలతో కాసేపు సరదాగా గోలీలాట ఆడిన కేకే

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 20:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ



సందర్భంగా చిన్న పిల్లలు గోలీలాట ఆడుతుండటం కనబడడంతో కేకే మహేందర్ రెడ్డి ఆగి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పిల్లలతో కొద్దిసేపు గోలీలాట ఆడారు. అనంతరం పిల్లల చదువు విషయాలను అడిగి ముచ్చటించారు. అధికార పార్టీ నాయకుడైన ఇంత కూడా గర్వం లేకుండా సింప్లిసిటీని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సెంట్ ఆంటోనీ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



**సదాశివపేట, జూలై 20, (తెలంగాణ పత్రిక ):** శనివారం సదాశివపేట సెయింట్ ఆంథోనీ పాఠశాల లో బోనాల పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు బోనాలతో, ఆట పాటలతో అందరినీ ఆకట్టుకు న్నారు పోతురాజుల సందడి, పాఠశాల ఆవరణంలో పూర్తి బోనాల జాతర హడావిడితో నిండి పోయింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకమైనటువంటి బోనాల పండుగ గురించి మన సంస్కృతి ,సాంప్రదాయాలకు విలువలనిస్తూ మన పండుగలని,వాటి ఆచారాలని పిల్లలకి తెలిసే విధంగా ఇలాంటి కార్యక్ర మాలు చేయడం ముఖ్యమని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కృతి ఆచారాలు తెలిపే విధంగా ఇలాంటి కార్యక్ర మాలు ప్రతి పాఠశాల నిర్వహించాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల వనభోజనం మహోత్సవం...

**రాయికల్ జూలై 20(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మూట పెల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆషాడ మాస వనభోజన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 100 మంది కుటుంబ సభ్యులంతా కలిసి ఒకే చోట చేరి ఆటపాటలతో సరదాగా గడిపారు.




విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్లా లావణ్య,ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న,కోశాధికారి అయిత మాధవి.తదితరులు పాల్గొన్నారు

# కోదాడలో ఆగస్టు 3 న ముత్యాలమ్మ బోనాల పండుగ సంబరాలు



**కోదాడ : జూలై 20** :కోదాడ పట్టణంలో ఆగస్టు 3 న ముత్యాలమ్మ బోనాల పండుగ సంబరాలను నిర్వహిస్తున్నట్లు ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ పట్టణ పెద్దలు ఏకగ్రీవం గా నిర్ణయించారు. ఆదివారం ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ, పట్టణ పెద్దలు ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశంలో పెద్దలు చెప్పిన మాట ప్రతీయేట శ్రావణమాసం రెండవ ఆదివారం ముత్యాలమ్మ పండుగ నిర్వహించే విధంగానే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బనకచర్లపై చైతన్య ఉద్యమం

**- తెలంగాణ నీటి హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తాం**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 20 (తెలంగాణ పత్రిక):** బిఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ నీటి హక్కులపై సిద్దిపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పటు చేస్తామని చిన్నకోడూరు మండల బిఆర్ఎస్వీ అధ్యక్షులు గుజ్జ రాజు, టౌన్ కోఆర్డినేటర్ రెబల్ రమేష్, మేర్గు మాధవ్, మైలారం వంశీ, శ్రావణ్ గౌడ్ అన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు అన్ని విద్యాసంస్థల్లో ఆంధ్రప్రదేశ్ జలదోపిడి, గోదావరి నది జలాల్లో తెలంగాణ వాటా మరియు బనకచర్ల ప్రాజెక్టు ద్వార తెలంగాణ రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని విద్యార్థులకు వివరిస్తామని తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారారని అన్నారు, రాష్ట్ర నీటి హక్కులలో రాష్ట్రాన్ని తాకట్టు పెడితే సహించబోమని తెలిపారు.

# ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను జయప్రదం చేయండి



**చర్ల జూలై 20(తెలంగాణ పత్రిక):** చర్ల మండల కేంద్రంలో ఆదివారం నాడు గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయితీలలో పర్యటించి, సుబ్బంపేట గ్రామంలో ఆదివాసుల తో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీల హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఆగస్టు 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాలు ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్ ఏరియా చట్టాలను ఏమాత్రం ఆదివాసుల సంక్షేమం, చట్టాల అమలు కోసం రాజకీయ పార్టీ ల శాసనసభ్యులు మంత్రులు పనిచేయడం లేదని విమర్శించారు .షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఆదివాసి యువత మొత్తం భవిష్యత్తు ఉద్యమాలకు నడుము బిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఇర్ప ప్రకాష్ ఏక సురేంద్ర, కాక రాంబాబు, యలం రమేష్, యాక సూరిబాబు, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మైసమ్మ తల్లినీ దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

**-నగునూరి వెంకటేశ్వర్ గౌడ్-**



**చెన్నూర్/జూలై 20(తెలంగాణ పత్రిక):** మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలోని గాంధారి మైసమ్మ అమ్మవారిని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోకు లు దర్శించుకున్నారు. ఆషాడ మాసం బోనాల జాతర పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లోని ప్రజలతో పాటు, చెన్నూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జనార్దన్,సీనియర్ నాయకులు డివి దీక్షితులు, దేవరనేని సంజీవ రావు, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు దన్ సింగ్, కోటపల్లి మాజీ మండల అధ్యక్షులు మంత్రి రామయ్య, కోటేశ్వరరావు పల్లె బూత్ అధ్యక్షుడు సాయి లు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు - నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు





**(తెలంగాణ పత్రిక జులై 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను అన్ని ప్రాంతాల్లో ఘనంగా జరుపుకుంటున్న ఈ శుభకారణంగా, రాష్ట్రంలోని ప్రజలందరికీ నా హృదయపూర్వక బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. బోనాలు కేవలం భక్తి ఉత్సవం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల ఆత్మీయతను, మహిళల భక్తిశ్రద్ధను, సామూహిక ఐక్యతను ప్రతిబింబించే ఒక గొప్ప పండుగ. అమ్మవారికి సమర్పించే బోనం, ఊరేగింపులో పాల్గొనే పోతురాజు, మేళతాళాలు,తెలంగాణ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మహాకాళి తల్లిని ప్రార్థిస్తున్నాను. గ్రామీణ జీవన శైలి నుండి పట్టణాల వరకు ఈ పండుగ ప్రజల్ని ఒకే చోట చేర్చే మంత్రంగా నిలుస్తోంది. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారు అందరిపై దయాచూపి, అన్ని కుటుంబాల్లో శాంతి, ఆనందం, ఆరోగ్యం పంచాలని ఆకాంక్షిస్తున్నాను. జై తెలంగాణ! జై మహాకాళి తల్లి! నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డిఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ హెల్త్ ప్లానర్ ఆర్బిజీ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు

# బసవతారక నగర్ వడ్డెర వృత్తిదారులకు ఇండ్లు,ఇండ్లస్థలాలు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి

**-వడ్డెర వృత్తిదారులకు అండగా వడ్డెర వృత్తిదారుల సంఘం**
**-వృత్తిదారుల ఇండ్లపై దాడులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**-వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్**





**రంగారెడ్డి జిల్లా 20 (తెలంగాణ పత్రిక):-**బసవతారక నగర్ లో నివసిస్తున్న వడ్డెర వృత్తిదారులకు ఇండ్లు,ఇండ్లస్థలాలు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పరిధిలోని గౌలిదొడ్డి బసవతారనగర్ లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా పల్లపు విఘ్నేశ్ మాట్లాడుతూ బసవతారక నగర్ లో గత 30 సంవత్సరాల నుండి దాదాపు 200 కుటుంబాలు నివసిస్తున్నారని అన్నారు.వీరికి రేషన్ కార్డ్స్,కరెంటు బిల్లులు,ఆదార్ కార్డ్స్,ఓటర్ అయిడికార్డ్స్ ఉన్నాయని అన్నారు.కానీ 30 సంవత్సరాలనుండి ఉన్నవారికి పెత్తనం దారులు,స్థానిక కార్పొరేటర్ అండతో గుడిసెలను కూల్చడం,భయభ్రాంతులకు గురిచేసిన వారిని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు వృత్తి దారుల సంఘం అండగా ఉంటుందని అన్నారు.వడ్డెర వృత్తిదారులందరూ ఐక్యతతో ఉండాలన్నారు.వడ్డెర వృత్తిదారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.వడ్డెర వృత్తిదారులకు ఇండ్లు,ఇండ్లస్థలాలతో పాటు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్,యువజన సంఘం నాయకులు తింక యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# దోషులను కఠినంగా శిక్షించాలి

**భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకుల డిమాండ్**



**వాంకిడి జూలై 20(తెలంగాణ పత్రిక):-** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట లోని అగ్రకులానికి చెందిన నైనాల రాజిరెడ్డి వారి కూతుర్ని ప్రేమించాడనే ద్వేషంతో మహర్ నేతకాని కులానికి చెందిన దళితుడు చల్లూరి మల్లేష్ ను హత్య చేయడం హేయమైన చర్య అని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వెల్గటూరు వెళ్లి వస్తుండగా కొత్త వంతెన పై మాటు వేసిన నైనాల రాజిరెడ్డి, మల్లారెడ్డి, హరీష్ లు మల్లేష్ విచక్షణ రహితంగా చితకబాదిన అనంతరం అక్కడినుండి కోటిలింగాల వెళ్లే రోడ్డులో గల పాత వైన్స్ వెనకాల తీసుకువెళ్లి అతి కిరాతకంగా కత్తులతో పొడిచి పొడిచి చంపేయడం దారుణమని, వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించేల ఫాస్ట్ ట్రాక్ కోర్టుని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాంటి వారు సభ్య సమాజంలో జీవించే హక్కు లేదని,పరువు పేరుతో హత్య చేసిన దోషులను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారము బెయిల్ దొరకకుండా సెక్షన్లు పెట్టి మరో సారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్నా చల్లూరి మల్లేష్ చని పోవడంతో ఆ నిరుపేద కుటుంబం రోడ్డున పడ్డదని వెంటనే ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

ఇరు వర్గాలకు న్యాయం చేయాలి

తిర్యాణి మండలంలోని సుంగపూర్ గ్రామంలో ఎం.ఆర్. పి.ఎస్, అంబేద్కర్ సంఘం నాయకుల మధ్య తలెత్తిన వివాదంలో ఇరు వర్గాలను అధికారులు శాంతింప చేసి సమ న్యాయం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు.ఆదివారం జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు వారి జెండాను ఆవిష్కరించడం సరికాదని, ఎం.ఆర్.పి.ఎస్ జెండా ఇతర క్యాక్రమాలు చేయటానికి అధికారులు మరో స్థలం చూపించాలని వారు కోరారు. ఈ విషయంలో తిర్యాణి మండల పోలీస్ అధికారులు ఏ ఒక్క వర్గానికి వత్తాసు పలకకుండా నిబద్ధతతో వ్యవహరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, వాంకిడి మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి,గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే,సమాజ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, శ్యామ్ రావు లహుజి దుర్గే, సిద్దార్థ యువజన సంఘం నాయకులు, రమేష్ డోంగ్రే,విఠల్ చునార్కర్, వివేక్ సంఘదీప్,అన్నారావు,రమేష్ జాడే,తిరుపతి, స్వాగత్, పోచాలు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీలకు రాజీనామా పెద్ది సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక



**నల్లబెల్లి జులై 20 తెలంగాణ పత్రిక :**కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నల్లబెల్లి యువత..యువ నాయకుడు మేడిపెల్లి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో 100 మంది యువకుల చేరిక.. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ.యువతను మోసంచేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి..రోడ్లను రద్దుచేసి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే....నియోజకవర్గ అభివృద్ధి నిధులను సొంత ఏజెన్సీ కాంట్రాక్టు సంస్థకు మళ్లించుకుంటున్నా ఎమ్మెల్యే....కాంట్రాక్టు పనుల కోసం ప్రాజెక్ట్ కడుతనంటూ కొత్త డ్రామాలు మొదలుపెట్టిన ఎమ్మెల్యే..రైతుల యూరియా కష్టాలు తీర్చలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం...కేసీఆర్ నాయకత్వంలో మండలం లోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసాను..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి శూన్యం.. మండల అభివృద్ధికి నేను తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు..మహిళా సంఘాల భవనాలు,కమ్యూనిటీ హాల్స్,సెంట్రల్ లైటింగ్,గ్రామపంచాయతీ భవనాల కోసం నిధులు తెస్తే అవి చెల్లవని కాంగ్రెస్ పార్టీ అసమర్థ నాయకులు ప్రచారం చేస్తున్నారు..అదే జీవో ల ద్వారా వచ్చిన రోడ్ల పనులు రద్దు చేస్తున్నారు .సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ వసూళ్ల దందా చేస్తున్నారు.పోలీసులను ,అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలపై ,మా పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తున్నారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, పిఏసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీలు, క్లస్టర్ బాధ్యులు ,మండల పార్టీ నాయకులు ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు..

# మా ఊరి మహాలక్ష్మిలు ఘనంగా బోనాలు ఎత్తుకున్నారు !



**తెలంగాణ పత్రిక అశ్వారావుపేట టౌన్ జులై 20 :**అశ్వారావుపేట మండలం వినాయకపురం లో తెలంగాణ పూల పరిమళాలతో మార్మోగిన అమ్మవారి బోనాల మహోత్సవం తెలంగాణ సంప్రదాయానికి చిరునామా అయిన బోనాల పండుగ మా ఊరిలో అద్భుతంగా నిర్వహించబడింది. మహిళలు జట్టుగా బోనాలు ఎత్తుకొని ఊరంతా సాంప్రదాయ మేళ తాళాలతో ఊరేగారు. పట్టు చీరలు, పసుపు కుంకుమలతో మెరిసిపోయిన మహాలక్ష్మిల వేషధారణ తలపై బోనం, చేతిలో నెమలిపిట్ట పూల తోరణం – ప్రతి ఒక్కరు అమ్మవారికి అర్పణగా తమ భక్తి చాటారు. మట్టితో తయారైన బోనాల్లో అన్నపూర్ణ దేవిగా అమ్మవారికి రుచికరమైన వంటలు సమర్పించి, భక్తిపూరితంగా పాటలు పాడుతూ ఊరంతా స్తోత్రాలు ఆలపించారు.పల్లకీలపై అమ్మవారి ఊరేగింపు – డప్పులు, తాళాలు, కిరణాలతో గ్రామం మార్మోగింది!పల్లకిలో అమ్మవారి విగ్రహాన్ని సుందరంగా అలంకరించి ఊరేగించారు. యువకులు డప్పు మేళంతో గమ్మత్తుగా నృత్యం చేశారు. చిన్నారులు పల్లకీ ముందు కర్చీఫ్ డాన్స్ తో ఆకట్టుకున్నారు.ప్రతి ఇంటి ముందు ముగ్గులు, దీపాలతో స్వాగతం పల్లె మొత్తం పండుగ వాతావరణంలో తేలియాడింది. పాడేపాటలు, పోతురాజుల ఆటలు, రంగుల కిరీటాలు, రక్తిమ కుంకుమలతో ముద్దుగా బోనాలు%%% నిజంగా మా ఊరికి ఆనందం, అభిమానం, అంకితభావం అన్నీ కలిసి వెలసిన రోజు ఇది! తెలంగాణ ఆత్మను చాటిన మా ఊరి మహిళలు శ్రీ చిలకగండి ముత్యాలమ్మ అమ్మవారి దీవెనలతో మా ఊరు సుఖంగా ఉండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని బోనాల రూపంలో మహాలక్ష్ములు పునీతమైన ప్రార్థనలు చేశారు

# చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటా.!

**- యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి**





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 20 (తెలంగాణ పత్రిక):**జీవిత కాలం చివరి వరకు ప్రజాసేవలో కొనసాగుతానని యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన చిన్నకోడూరు లో లైట్ మోటార్స్ వెహికల్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కట్ట మైసమ్మ ప్రతిష్ట మహోత్సవాలకు హాజరయ్యారు. ఆత్మీయ పలకరింపులు ఆప్యాయతల మధ్య కట్ట మైసమ్మ అమ్మవారిని వంగ రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. వంగ రాజేశ్వర్ రెడ్డికి యూనియన్ సభ్యులు గ్రామస్తులు శాలువా లతో పూల మొక్కలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అన్న దాన కార్యక్రమంలో భాగంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన అనంతరం వేద పండితులు కూడికంటి సదాశివశర్మ పంతులును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని శర్మ పంతులు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మాజీ ఎంపీటీసీ పానుగంటి శారద రమేష్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు.గ్రామంలో ప్రతి ఒక్కరిని పేరు పెట్టి పలకరిస్తూ ఆప్యాయంగా దగ్గరికి తీసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఏ సహాయమైనా చేయడానికి వెనుకాడనని ప్రజలకు అందుబాటులో ఎప్పుడూ ఉంటానని తెలిపారు. యువతతో ఫోటోలు దిగి కాసేపు ముచ్చటించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# నెరవేరిన రేషన్ కార్డుల కళ...

**హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**
**గంభీరావుపేట లో నూతన రేషన్ కార్డుల పంపిణి**
**గత 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం**
**2 సంవత్సరాల కాలంలోనే రేషన్ కార్డులు పంపిణి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్**
**ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరు**





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 20:** రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రం లోనీ గాయత్రి ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ జిల్లా ఉపాధ్యక్షులు కుమిరిశెట్టి తిరుపతి బీసీ అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్ధ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని,కానీ వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ% అని అన్నారు.రేషన్ కార్డు అనేది కేవలం పేద మధ్యతరగతి పేద బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని,అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేసామంటూ తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుందని అన్నారు.అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మారుతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలి

**పంటలు వేసిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి**
**పెండింగులో ఉన్న 2 లక్ష రుణమాఫీని తక్షణమే పూర్తి చేయాలి**
**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఏఐకెఎఫ్ రాష్ట్ర బృందం**



**వరంగల్ జిల్లా జులై 20 తెలంగాణ పత్రిక :** రైతుల ప్రస్తుత తక్షణ అవసరాలైన సరిపడా యూరియా, పంట రుణాలు రెండు లక్షల రుణమాఫీని భేశరత్తుగా అందించి ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రతినిధి బృందం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి మెమోరాండం ఇచ్చినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. ఈ మేరకు అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి ఏఐఏ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి లా ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ప్రస్తుత రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గత సంవత్సరం కంటే 40 శాతం తక్కువ పంటలు వేసిన అందుకు తగిన విధంగా సరైన వ్యవసాయ ప్రణాళిక రూపొందించి పంట రుణాలు ఎరువులు రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రైతుల పంటలకు సరిపడా యూరియా దొరకక రోజంతా లైన్ లో నిలబడి అష్ట కష్టాలు పడితే ఒకటి రెండు బస్తాలకు మించి ఇవ్వడం లేదని మరోవైపు రైతుల్లో కన్ఫ్యూజన్ నింపే విధంగా సరిపడా ఉందని ఒకవైపు ప్రత్యామ్నాయంగా వెతకాలని మరోవైపు డీలర్లే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఇంకోవైపు పరస్పర విరుద్ధమైన ప్రకటనలతో కాలం వెళ్ళబుచుతూ రైతుల యూరియా కొరతను మాత్రం తీర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్షతను మాని రాష్ట్ర కోట కనుగుణంగా యూరియాను పంపించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రైతుల సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని, దీంతోపాటు పంటల పెట్టుబడి కోసం పంట రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకర్లు కుంటి సాకులతో అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఎస్ఎల్బీసీ ఆదేశాలు స్పష్టంగా ఉన్న అమలు చేయడం లేదని ప్రభుత్వం సైతం పట్టించుకోకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారాలు ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా తక్షణమే పంట వేసిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల పంట రుణం మాఫీ బేసరత్తుగా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పోతుగంటి కాశి వస్కుల కిరణ్ ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# సోమారం గ్రామంలో రెండు కాంగ్రెస్ అసమ్మతి వర్గాల మధ్య తోపులాట..

**-ఝాన్సీ రెడ్డి వర్సెస్ కాకిరాల హరిప్రసాద్...**
**-ఒకే గ్రామంలో రెండు కాంగ్రెస్ అసమ్మతి సమావేశాలు...**
**-పోలీసుల పహారాలో కాంగ్రెస్ క్లస్టర్ సమావేశాలు..**
**-కాకిరాల హరిప్రసాద్ కు మద్దతు పలికిన గ్రామస్తులు...**
**-నేడు ఝాన్సీ రెడ్డిపై సీఎం రేవంత్ కు ఫిర్యాదు చేయనున్న ముఖ్య నాయకులు..**







**తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆరూరి రవి ( జులై 20 తొర్రూరు):** మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. మండలంలోని సోమారం గ్రామంలో ఆదివారం ఒకే రోజు, ఒకే సమయానికి రెండు వేర్వేరు కాంగ్రెస్ వర్గాలు నిర్వహించిన సమావేశాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిస్థితి కారణంగా పోలీసులు ప్రత్యేక పహారా ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ మీటింగ్‌కు సమాంతరంగా, ఆమె కుమారుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి వర్గానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ మరో సమావేశాన్ని నిర్వహించారు. ఝాన్సీ రెడ్డి వర్గం సమావేశానికి స్థానిక గ్రామస్తుల నుంచి తక్కువ స్పందన ఉండడంతో, చుట్టుపక్కల గ్రామాల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి సమావేశాన్ని నిర్వహించారు. మరోవైపు హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి గ్రామ ప్రజలు భారీగా హాజరవడంతో, అనంతరం టీపీసీసీ నేతలు హరిప్రసాద్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసినా, ఆయన ఎటువంటి ఒప్పందాలకు అంగీకరించకుండా తన వర్గానికి ప్రత్యేక సమావేశాన్ని కొనసాగించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, మండల ఇంచార్జ్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవేందర్ రెడ్డి తదితరులు జోక్యం చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. సొమారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో టీపీసీసీ నేత ఝాన్సీ రెడ్డి ఫోటో లేకపోవడమూ పార్టీ వర్గ విభేదాలకు మరో ఉదాహరణగా నిలిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో గ్రామంలో గందరగోళ వాతావరణం నెలకొని, భవిష్యత్‌లో పార్టీ వర్గ పోరాటాలు మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**-నేడు రేవంత్ రెడ్డిని కలవనున్న తొర్రూరు కాంగ్రెస్ ముఖ్య నాయకులు..**

పాలకుర్తి నియోజకవర్గంలో ఝాన్సీ రెడ్డి నియంత పాలనపై ఫిర్యాదు చేసేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని నేడు తొర్రూరు మండలానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ ముఖ్య నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి ఉదయం 7:30 నిమిషాలకు సమయం ఇచ్చినట్లు, ఝాన్సీ రెడ్డి పై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు,ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేసి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో అలాంటి కష్టపడ్డ కార్యకర్తలను కాపాడేందుకు ప్రయత్నం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు రెండుసార్లు ఫిర్యాదు చేశారు.

# ఆయిల్ ఫామ్ మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

**పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట జులై 20 తెలంగాణ పత్రిక :** దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ మొక్కల సాగు ద్వారా అధిక లాభాలు పొందవచ్చని,సంప్రదాయ పంటలే కాకుండా వాణిజ్య పంటలపై కూడా రైతులు ఆసక్తి పెంచుకోవాలని కోరారు.కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు చుక్క రమేష్,పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.






# కూసుమంచి మండలంలో BRS పార్టీకి షాక్: మునిగేపల్లి గ్రామం నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక





**(తెలంగాణ పత్రిక జులై 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు ఊహించని మలుపు తిరిగాయి గ్రామంలోని సుమారు 30 కుటుంబాలు BRS పార్టీకి గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీలో చేరాయి..గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో మునిగేపల్లి గ్రామం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టక పోవడంతో..మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రామంలో. ఇందిరమ్మ ఇల్లు 1,2 విడతలుగా - 20 మంజూరు దాదాపు 40 లక్షల రూపాయలతో గ్రామ అంతర్గత సిసి రోడ్లు.తల్లంపాడు నుండి రాజేశ్వరపురం వయా బోదులబండ వరకు డబుల్ రోడ్డు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేసేందుకు సుమారుగా 10 లక్షలు నిధులు మంజూరు. మునిగేపల్లి కాలనీ నందు ఇళ్లపైనున్న 11 కెవి విద్యుత్ లైన్లు మార్పు.పేదలకు ఎంతో అవసరమైన రేషన్ కార్డులు మంజూరి... 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు...మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.గ్రామ అభివృద్ధిలో భాగంగా అలాగే రైతులకు ఉపయోగపడే దొంగ వాగు రోడ్ మరియు మునిగేపల్లి వెంకట్రాం పురం వరకు తారు రోడ్డు మంజూరి చేయాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం వ్యాప్తంగా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో ఈరోజు జాయిన్ కావడం జరిగింది.బొమ్మగాని శివయ్య తెలిపినారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంబురు దయాకర్ రెడ్డి సమక్షంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ రామ శ్రీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సైదులు అధ్యక్షతన ఈ కుటుంబాలు అధికారికంగా పార్టీలో చేరగా, స్థానిక నాయకులు రామ నాగేశ్వరరావు రామ వీరభద్రం అప్పగాన్ని రామ్మూర్తి గుగ్గిళ్ళ మోహన్ గుగ్గిళ్ళ బొందయ్య స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధిపై BRS వైఫల్యమే ఈ మార్పుకు ప్రధాన కారణమని నాయకులు వ్యాఖ్యానించారు.ఈ చేరికలు మండల రాజకీయ సమీకరణాల్లో మార్పునకు దారితీస్తాయి.

# తెలంగాణ 'అన్నప్రసాద నైవేద్యం' బోనం

**- చిత్రం గీసి ఆవిష్కరణ**
**- అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం**







**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 20 (తెలంగాణ పత్రిక):** బోనాల పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ఆదివారం 'బోనం నైవేద్యం' క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుస్తుం మాట్లాడుతూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు పండుగలు సమాజలను, సంస్కృతిని కళావంతం చేస్తాయని, బోనాలపండుగ తెలంగాణ అస్తిత్వం,అని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నలుదిశలా వ్యాపింపజేస్తుందని అన్నారు . సిఎం కలలుగన్న బంగారు తెలంగాణ జాతీ పండుగ బోనాలు అధిగమిస్తోందని కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణ సుభిక్షం కావాలని, ఐక్యమత్యం సహజీవనం సుఖ సంతోషాలు పెంపొందించాలని తెలంగాణ బోనాల పండుగ ప్రపంచ వ్యాప్తంగా శాంతిని ఖ్యాతిని అందించాలని ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఆర్ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రుబినారుస్తుం, సాధిక్ ఎండి రహీం, తదితరులు పాల్గొన్నారు. అందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు.

# మండలంలో పెరుగుతున్న సీజనల్ వ్యాధులు...

**దోమలతో పొంచి ఉన్న ప్రమాదం.**



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై20:** వర్షాకాలంలో వ్యాధుల పెరుగుతున్న నేపథ్యంలో ఆహారం, కలుషిత నీరు, అపరిశుభ్ర వాతావరణం, దోమల కారణంగా రోగాలు పంజా విసురుతాయి. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా, డెంగీ వ్యాధుల నిర్మూలన మాసోత్సవాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కీటక జనితంగా మలేరియా, గున్యా, డెంగీ, కలుషిత నీరు, ఆహారం ద్వారా టైఫాయిడ్, అతిసార వ్యాధులకు గురవుతున్నారు. వీటిపై సకాలంలో వైద్యం అందకపోతే ఒక్కోసారి ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంది.వ్యాధులు లక్షణాలుడెంగీ:దోమకాటు ద్వారా డెంగీ వస్తుంది. ఆకస్మిక జ్వరం, కండరాలు, కీళ్లు, కంటి లోపలి భాగంలో నొప్పులు ఉంటే డెంగీగా అనుమానించాలి. కొంతమందికి శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ల నుంచి రక్తం వస్తుంది. ఎలీసా పరీక్ష ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వ్యాధిని నిర్ధారిస్తారు.మలేరియా:దోమ కుట్టిన 7 నుంచి 10 రోజుల్లోపు చలి, వణుకు, ఒళ్లు నొప్పులతో విపరీతమైన జ్వరం వస్తుంది. రోజు విడిచి రోజు జ్వరం వస్తుంది. రక్త పరీక్ష ద్వారా వ్యాధిని నిర్ధారించి మందులు అందజేస్తారు. గత మూడేళ్లలో ఈ కేసులు ఎక్కువగా నమోదు కాలేదు. ఈ ఏడాది ఇప్పటి వరకు మండలం లో2 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.టైఫాయిడ్:కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం ద్వారా వస్తుంది. తీవ్ర జ్వరం, పొట్ట, వీపు, ఛాతిపై దద్దుర్లు వస్తాయి. పెద్దవారిలో మలబద్ధకం, కడుపునొప్పి, తలనొప్పితో పాటు ఆకలి మందగించడం, చిన్న పిల్లల్లో విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఒక్కోసారి పేగుల్లో పుండ్లు సైతం ఏర్పడతాయి.దీని పై సంబంధిత శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి.పల్లె ప్రాంతాలు పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరడం జరుగుతుంది.

# బాధితుడికి నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేస్తాను :

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 20 :-**ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి గ్రామంలో శనివారం అర్ధ రాత్రి జరిగిన విద్యుత్ ఘాతంలో పశువుల కొట్టంతో పాటు పిండి గిర్నీ అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సంఘటన స్థలానికి చేరుకొని ఘటన జరగడానికి గల కారణాన్నీ తెలుసుకొని బాధితుడైన ఎనగుర్తి గౌరీ శంకర్ కు ప్రభుత్వ పరంగా అందే సహాయాన్ని త్వరగా వచ్చేలా కృషి చేస్తానన్నారు.తనవంతుగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఆరోగ్య హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**సత్తుపల్లి, జులై 20 (తెలంగాణ పత్రిక):** కల్లూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య హాస్పిటల్ ను ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం ప్రభాకర్ నీరజ చౌదరి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, బైర్ల కాంతారావు, కల్లూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఆన్లైన్ క్విజ్ బ్రౌచర్ విడుదల



**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై20:**హైదరాబాద్ వేదికగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 1628 టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి , పోటీ మరియు ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తున్న శరయు ఎడ్యూ ప్రో ఇన్స్టిట్యూట్ మరియు యువ రచయిత, కవులను ప్రోత్సాహస్తు,వారు రాసిన ఆర్టికల్స్ ని అంతర్జాతీయ మ్యాగజైన్స్ లలో ప్రచురిస్తున్న ఎడ్యూ మెంటు, వెంకట్స్ టైం యూట్యూబ్ చానెల్స్ వారితో సంయుక్తంగా ఓం ఆదిత్య గాయత్రి స్కూల్, భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నర్సరీ నుండి పి. ఎహ్. డి. వరకు అన్ని తరగతుల విద్యార్థులకు ఆన్లైన్ వేదికగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఆన్లైన్ జి కె టెస్ట్ బ్రౌచర్ ని విడుదల చేసారు.

# మారమ్మ తల్లి గుడిలో బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే



**కల్లూరు జూలై 20 (తెలంగాణ పత్రిక) :**కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్ఎస్పి అడ్డరోడ్డులో గల మారెమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు చేసి బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టుతో సత్తుపల్లి నియోజకవర్గంలో గోదారమ్మ నీళ్లు పరుగులు పెడుతున్నాయి. అదేవిధంగా నియోజకవర్గంతో పాటు రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారికి మొక్కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, బైర్ల కాంతారావు, స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఖమ్మం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో బోనాల జాతర




**(తెలంగాణ పత్రిక జులై 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**విద్యతోపాటు వివిధ రకాల భక్తిశ్రద్ధలతో ఉన్నటు వంటి విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు ముఖ్య అతిథి గా ప్రిన్సిపాల్ రణధీర్ మరియు స్కూల్ అకాడమీకి ఇన్చార్జి యోగానంద రెడ్డి మరియు భూపతి రెడ్డి కోఆర్డినేటర్ మేడం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కలిపి ఈ కార్యక్రమాన్ని విజయంతో బోనాల కార్యక్రమాన్ని వివిధ వేషధారణలతో విజయవంతం చేశారు.

# ఏసీపీ మాధవిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జులై 20:** కరీంనగర్ నగరంలో ఎసిపి మాధవిని తన నివాసంలో మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఇటీవల ఎసిపి మాధవి భర్త కరీంనగర్ పిటిసి ప్రిన్సిపల్, డీఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి చెందారు. మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కరీంనగర్ సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితరులు ఉన్నారు.

# విశిష్ట సదస్సుకు మద్దిశెట్టి సామేలుకి ఆహ్వానం

**సత్తుపల్లి, జూలై 20 (తెలంగాణ పత్రిక):**భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన భారతీయ సర్వ సమాజ మహాసంఘ్, గ్లోబల్ అహ్లువాలియా కళాల్ కల్వార్ కలార్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, ఈ నెల 25 శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు ఎన్సీయూఐ ఆడిటోరియం, సహకార సంఘ భవన్–3, ఇంటర్నేషనల్ ఏరియా, హౌజ్ ఖాస్, న్యూ ఢిల్లీ లో ఒక విశిష్ట సదస్సు నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమానికి భారతీయ సర్వ సమాజ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలుని ముఖ్య ఆహ్వానితులుగా రామ్ కుమార్ వాలియా (గ్లోబల్ అధ్యక్షుడు – జాతీయ అధ్యక్షుడు భారత ప్రభుత్వ మాజీ సలహాదారు మినిస్ట్రీ ఆఫ్) ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామదాస్ అథవాలే, కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి త్రివేంద్ర సింగ్ రావత్, మాజీ మంత్రి ముఖ్యమంత్రి, ఉత్తరాఖండ్ రమేష్ పోఖ్రియాల్ 'నిషాంక్, మాజీ కేంద్ర మంత్రి డా. అజయ్ అలౌ రాజ్యసభ సభ్యులు, బిహార్ సత్యదేవ్ పచౌరీ, మాజీ కేంద్ర మంత్రిమనోజ్ తివారీ, ఎంపీ, ఢిల్లీబీగోపాల్ భర్గవ, మాజీ మంత్రి, మధ్యప్రదేశ్, ఇతర ప్రముఖ పార్లమెంటు సభ్యులు, చట్టసభ సభ్యులు, సంఘ నాయకులు పాల్గొననున్నారని, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేయాలన్న దిశగా పథకం వేసినదిగా నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రాల వారీగా ప్రతినిధులకు గౌరవం కల్పించబడిందని తెలిపారు.



# ఆదివాసి ప్రజలను అడవులకు దూరం చేయవద్దు

**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 20:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొమురం భీం కన్జర్వేషన్ కారిడార్ పేరిట జీవో నంబర్ 49ను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ఓయూ జేఏసీ నేత సాగబోయిన పాపారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జూలై 21న సోమవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్ కు ఐక్య ఆదివాసి సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. ఆదివాసి ఐక్య సంఘాలు తలపెట్టిన బందుకు ఆదివాసీ విద్యార్థి సంఘం, ఓయూ జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు కేటాయించి అడవుల్లో నివసించే జంతువులపై చూపే ప్రేమ.. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధిపై పాలకులు ఎందుకు కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ ల పేరుతో, వన్యప్రాణ సంరక్షణ పేరుతో ఆదివాసి జీవన విధ్వంసం చేస్తున్నారు. ఖనిజ సంపదపై కన్నేసి బయోడైవర్సిటీ పేరుతో బలవంతంగా ఆదివాసులను అడవుల నుండి గెంటేసే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వాలు జీవో నెంబర్ 49ని తీసుకువచ్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమరం భీమ్ ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్ నగర్ ప్రాంతాలలోని 339 ఆదివాసీ గూడెలను కాళీ చేయించి 1,49,889 హెక్టార్లు, సుమారు మూడు లక్షల ఎకరాల అటవీ భూమి స్వాధీనం చేసుకునేందుకు మరో కొత్త నాటకానికి తెర లేపారు. అడివే ఆధారంగా జీవనం కొనసాగిస్తున్న ఆదివాసులపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసీ ప్రజలను, ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవతావాదులుగా మనందరిపై ఉందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 1/70 యాక్ట్, పేసా గ్రామసభ, 2006 అటవీ హక్కుల చట్టం, ఆదివాసీల అస్తిత్వాన్ని, ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను ఆదివాసీల మనుగడను ఆదివాసిలకు ఉన్న హక్కులు,చట్టాలను ఉల్లంఘిస్తూ ఏటువంటి గ్రామసభ తీర్మానాలు లేకుండానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమురం భీం కన్జర్వేషన్ కారిడార్ పేరిట తీసుకువచ్చిన జీవో 49ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క బందులో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, యువజన, విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, వామపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు, మేధావులు, బుద్ధి జీవులు, కార్మిక కర్షక వర్గాల ప్రజలు, మహిళలు మద్దతు తెలిపి బందును విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

**ప్రశ్నించే వారిపై దాడులు**

**తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి**

**సీపీఐ (ఎమ్ఎల్)న్యూడెమోక్రసీ నేత ముసలి సతీష్ డిమాండ్**

**చర్ల జులై 20(తెలంగాణ పత్రిక):**చర్ల మండలం నుండి వెంకటాపురం మండలం వరకు దాదాపు 25కు పైగా ఇసుక ర్యాంపులు నడుస్తున్నాయని, వేల లారీలలో అక్రమంగా ఇసుకను తరలించాడాన్ని ఆపాలని, సీపీఐ(ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. చర్ల నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిలో వేల ఓవర్ లోడ్ ఇసుక లారీలను రోడ్లమీద నిలుపుతున్నారని, దీనిలో భాగంగా చర్ల మండలం నుండి వెంకటాపురం మండలం వరకు గత 3నెలలుగా పూర్తి స్థాయిలో బస్సులు బందు అయ్యి, లారీలు రోడ్లమీద ఇరువైపులా నిలిచిపోవడం వలన కనీసం అంబులెన్స్ కూడా దారి లేకుండా పోయిందని ఆయన అన్నారు. 100ల జెసిబి యంత్రాలతో ఇసుకను అడుగంటి తవ్వకాలు జరిపి, పూర్తిస్థాయిలో ఇసుకను తరలించడం మూలంగా భూగర్భ జలాలు అడుగంటి, పంట పొలాలు దెబ్బతింటూన్నాయని, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. రోజుకు వేల సంఖ్యలో లారీలల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోన్నారని, తక్షణమే అధికారులు స్పందించి ఇసుక తరలింపును ఆపాలని, లేకుంటే భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గోదావరి నది మధ్యలో ఇసుకను 100ల జేసీబీలతో దోపిడీ చేస్తున్నారన్నారు. స్టాక్ యార్డ్,చెక్ పాయింట్లు,వే బ్రిడ్జిల ఊసే లేదని ముసలి సతీష్ మండిపడ్డారు. లెక్కకు మించి వేయిల లారీలతో జియో ట్యాగ్ లేకుండా ఇసుకను వేయిల లారీలలో తరలిస్తున్నారని మండిపడ్డారు. ఇది ఇలా కొనసాగితే రైతుల పొలాలు మట్టిదిబ్బలుగా మారుతున్నాయ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాబివృద్ధి సంస్థ నిబంధనలను మంత్రులు తుంగలో తొక్కుతున్నారని అన్నారు. గ్రామాల నుండి మధ్య దళారులు బొకర్ల ద్వారా ఇసుక తరలించి ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని అలాంటి దందాలు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నామని, మీడియా మిత్రులు ప్రశ్నిస్తే వారి పైన రేజింగ్ కాంట్రాక్టర్లు దాడులు చేపిస్తున్నారని, ఎర్ర జెండా పార్టీ నాయకులపైన అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజల సొమ్ము రోడ్లు బిర్జీలు కోట్ల రూపాయలు నాశనం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్పల సూర్యకాంతం, కోట నాగమణి, ఆదిలక్ష్మి, రాజమ్మ, శ్రీదేవి, కమల, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే విజయం

**-సంక్షేమ పథకాలను కార్యకర్తలు గడపగడపకు చేరవేయాలి**

**బిపార్టీలో కష్టపడిన వారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత**

**బిటీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి (తొర్రూరు), తెలంగాణ పత్రిక:**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని సోమారం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ దే విజయమని,రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయభే రి మోగించనున్నామని ధీమా వ్యక్తం చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎవరు అధైర్యపడవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని,కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని, గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు ఋణ మాఫీ లాంటి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జీ రాఘవరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, విద్యాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, ధరావత్ రాజేష్ నాయక్, యాకూబ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రామచంద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సహదేవ్, వీరస్వామి, గిరిధర్, అభిరామ్, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ 44 రహదారిలో ఆగి ఉన్న లారిని ఢీకోటిన కారు

**అక్కడికి అక్కడే మృతి చెందిన చిన్న**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం జులై 20:** ఆగి ఉన్న లారిని ఢీకోటిన కారు కారులో చిన్న అక్కడికక్కడే మృతి చెందారు, తన భార్య గాయాలతో ప్రాణపయనం తపింది. పెబ్బేరు పట్టణ ఎస్సై యుగంధర్ రెడ్డిని వివరణ కోరగా దూదేకుల చిన్న తండ్రి కాసిం సాహెబ్, వయసు 37 సంవత్సరాలు షాద్'నగర్ లో ఎంఎన్ఎస్ ల్యాబ్ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఉండేవాడు, అతని భార్య పద్మప్రియ కెనరా బ్యాంక్ చించోడు బ్రాంచ్లో ప్రభుత్వ ఉద్యోగిగాగా విధులు నిర్వర్తిస్తూ ఇద్దరు షాద్'నగర్ లోనే ఉండేవారు. 19. 7.2025 నాడు రాత్రి తన కారులో వారి సొంత గ్రామం కర్నూల్ కు వెళుచుండగా మార్గమధ్యలో రంగాపూర్ గ్రామ సమీపంలోని ఎన్ హెచ్ – 44 రోడ్డు పై ఆపిన లారీని కారు ఢీకొట్టిన కారు, కారులో వస్తున్న చిన్న పద్మప్రియ ప్రమాదానికి గురి అయ్యారు. చిన్నకు తలకు, ముఖానికి బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అదే కారులో ఉన్న చిన్న భార్య పద్మప్రియకు ఎడమ కాలు తొడ భాగంలో విరిగి ముఖానికి రక్త గాయాలు అయ్యాయి, 108 అంబులెన్స్ ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం పద్మప్రియను కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూల్ లోని కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. మృతుడు చిన్నకు తమ్ముడు అయినా ఖాసీమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చిన్న పోస్టుమార్టం అనంతరం మృతదేహాని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. అన్ని ఎస్సై యుగేందర్ రెడ్డి తెలిపారు.





# లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన తుంభూరు దయాకర్ రెడ్డి

**(తెలంగాణ పత్రిక జులై 20 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**నేలకొండపల్లి మండలంలోని 41 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ. 14 లక్షల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను నేలకొండ పల్లిలోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలోని 18 ఎంపీటీసీ 32 సర్పంచ్ ల స్థానాలను మొత్తం మనమే గెలుచుకోవాలి..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత నాయకుల మీద ఉంది..నాయకులు గ్రామాల్లో తిరిగి పార్టీని బలోపేతం చేయాలి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి గడపగడపకు ప్రభుత్వం సంక్షేమం అందిస్తుంది ముఖ్యమంత్రి సహాయ నిధి చాలా బృహత్తర మైంది గత ప్రభుత్వం లో ఎదురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన తుంభూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండలంలోని 41 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ. 14 లక్షల



ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను నేలకొండపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..మండలంలోని 18 ఎంపీటీసీ 32 సర్పంచ్ ల స్థానాలను మొత్తం మనమే గెలుచు కోవాలి..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత నాయకుల మీద ఉంది..నాయకులు గ్రామాల్లో తిరిగి పార్టీని బలోపేతం చేయాలి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి గడపగడపకు ప్రభుత్వం సంక్షేమం అందిస్తుంది ముఖ్యమంత్రి సహాయ నిధి చాలా బృహత్తర మైంది గత ప్రభుత్వంలో ఎదురు చూడాల్సి వచ్చేది. ఇప్పుడు రెండు మూడు నెలల లోనే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు వస్తున్నాయి మనందరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అండ దండలు గా ఉండాలి చూడాల్సి వచ్చేది.ఇప్పుడు రెండు మూడు నెలల లోనే ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు వస్తున్నాయి మనందరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అండదండలు గా ఉండాలి

# చొప్పదండి ఎమ్మెల్యే చొరవతో మొదలైన గంజి వాగు పనులు

## హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 20):**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్థంభంపెల్లి నుండి వేములవాడ ప్రధాన రహదారిలో ఉన్న గంజువాగు నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో గత వర్షాకాలంలో భారీ వర్షాలు పడడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి అసంపూర్తిగా మిగిలిపోయిన గంజి వాగు ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, లు సంబంధిత అధికారులతో ఈ నెల 9న పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్ కు త్వరతగిన నిర్మాణ పనులు మొదలుపెట్టి రాకపోకలకు



ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించగా. ఆదివారం కాంట్రాక్టర్ పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ప్రత్యేక చొరవ తీసుకొని గంజి వాగు నిర్మాణ పనులను మొదలు పెట్టించినందుకు ధన్యవాదాలు తెలిపారు త్వరగా త్వరతగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రయానణికులకు ఎంతో మేలు జరుగుతోందని అన్నారు. ఎంపిటిసి ఉపేందర్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో స్తంభంపల్లి గ్రామంతో పాటు చుట్టూ పక్క గ్రామాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే చొరవతో మళ్ళీ పనులు మొదలు అవడం తో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే కాంట్రాక్టర్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు

# ఎన్నిరోజులు ఈ ఎదురుచూపులు రైతుల యూరియా కష్టాలు తీరేదెన్నడో యూరియా కోసం రైతుల తిప్పలు

## పనులు వదులుకొని బస్తాల కోసమే సహకార సంఘాల సెంటర్ల వద్ద పడిగాపులు

**నర్సంపేట జులై 20 తెలంగాణ పత్రిక:**దుగ్గొండి మండలంలో యూరియా కోసం రైతులు సహకార సంఘాల వద్ద పడిగాపులు ఒకటి రెండు రోజులు ఉంటే తప్ప యూరియా దొరకని పరిస్థితి అదైనా ఒకటి లేదా రెండు బస్తాలు యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు మృగశిర కార్తీకి ముందే పెద్ద వర్షాలు కురవడంతో రైతులు మొక్కజొన్న పత్తి ఉద్యాన సోయా తదితర విత్తనాలు వేశారు విత్తనాలు మొలకెత్తి రెండు నెలలు కావస్తుంది పంటలకు వేసేందుకు యూరియా కోసం రైతులు ప్రాథమిక సహకార సంఘాల వద్ద పడి కాపులు కాస్తున్నారు మరోవైపు ఫెర్టిలైజర్స్ షాపుల్లో యూరియా ఉన్న కావాలంటే నానో యూరియా కొంటేనే యూరియా ఇస్తామని షాపు యజమానులు షరతులు పెడుతున్నారని . ఈ విధంగా యూరియా కోసం అవసరం లేని మందులను షాపు యజమా నులు కోనిపిస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో సొసైటీల వద్ద రైతులు యూరియా కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు నిత్యం పిఎసిఎస్ల వద్ద బారులు తీరుతున్నారు



ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరక్షించిన యూరియా దొరక్క అవస్థలు పడుతు పడిగాపులు కాస్తున్నారు.పంట ప్రారంభ దశలోనే ఇలా కొరత ఏర్పడితే చివరి వరకు పరిస్థితి ఏంటని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.దుగ్గొండి మండ లంలో పంట సాగయ్యే భూమి 24912 ఎకరాల విస్తీర్ణంలో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం.49,824 యూరియా బస్తాలు ఈ క్రాప్ కు అవసరం. దుగ్గొండి మండలనికి ఇప్పటివరకు 11 వెయ్యిల బస్తాలు వచ్చినట్టు అంచనా దుగ్గొండి మండలం వ్యవసాయ అధికారిని అడిగి పూర్తి సమాచారం తీసుకుందామంటే



ఆఫీసులో దొరకరు ఫోను ఎత్తరు, ఎప్పుడొస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారో ఎవరికీ తెలియదు. రైతులకు ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు సరిపోయేంత యూరియాని దిగుమతి చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా కట్ట మైసమ్మ బోనాల వేడుకలు

**సంగారెడ్డి జూలై 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం:** ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వినాయక సాగర్ చెరువు కట్ట మైసమ్మ పై ఉన్న శ్రీ కట్ట మైసమ్మ తల్లికి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు శాకాంబరి అలంకరణలో దర్శనం ఇచ్చింది. మహిళలు తలపై బోనాలు పెట్టుకొని శోభయాత్రగా ఆలయం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది మహిళలు ఒడిబియ్యం సమర్పించి తమ ముత్తైదు సౌభాగ్యాన్ని చల్లగా చూడాలమ్మా అంటూ తల్లిని చిన్న పెద్ద లేకుండా అందరూ కలిసి బోనాలు ఎత్తుకొని అమ్మవారికి అలంకరణ చేసి చల్లగా చూడాలమ్మ అంటూ ఆ తల్లిని వేడుకుని ప్రాధాయపడుతూ వర్షాలు బాగా కురవాలని శివసత్తులతో



అలంకరణలతో వచ్చి అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికి



కట్టమైసమ్మ చల్లగా చూడాలమ్మ అంటూ వేడుకున్నారు

# ప్లాంటేషన్ లు, పర్యాటక కేంద్రాల సందర్శన




## డాక్టర్ సిహెచ్ సువర్ణ ఐఎఫ్ ఎస్, పి సి సి ఎఫ్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జూలై 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, ఆదివారం రోజున డాక్టర్ సి. హెచ్. సువర్ణ., ఐ ఎఫ్ ఎస్ ., పి సి సి ఎఫ్. (హాఫ్) హైదరాబాద్. అటవీ అభివృద్ధిలో భాగంగా, గూడూరు అటవీ క్షేత్ర పరిధిలో ప్లాంటేషన్స్, ఈ సి ఓ. పర్యాటక కేంద్రాలు భీమునిపాదము, గుంజేడు ముసలమ్మ ప్రాంతాలను సందర్శించి తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో డి. భీమా నాయక్, ఐఎఫ్ఎస్ ., సి సి ఎఫ్. భద్రాద్రి సర్కిల్, విశాల్ బత్తుల, ఐఎఫ్ఎస్ , డీఎఫ్ఓ , మహబూబాబాద్ జిల్లా, వి. చంద్ర శేఖర రావు, ఏ సి ఎఫ్. ఎఫ్ డి ఓ .,గూడూరు (వన్యప్రాణి) విభాగము, బి. సురేష్., అటవీ క్షేత్రాధికారి గూడూరు, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# 28వ డివిజన్ అశోక్ నగర్ లో ఆషాడ మాసం బోనాల సందడి...





**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 20:**ఆషాడం మాసం చివరి ఆదివారం సందర్భంగా 28 డివిజన్ అశోక్ నగర్ లో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి అమ్మవారికి పెద్ద ఎత్తున బోనం సమర్పిం చారు. అలాగే మహిళా సమైక్యల సభ్యులంద రూ కలిసి కన్యకా పరమేశ్వరి గుడిలో మెహందీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోనాలతో, మెహేంది ప్రోగ్రాం తో అశోక్ నగర్ లో ఆషాడ మాస సందడి వాతావరణం తో కలకల్లాడింది. బోనాల కార్యక్రమంలో 28వ డివిజన్ అశోక్ నగర్ మహిళలు,ప్రజలతో పాటు మహేంది కార్యక్రమంలో మహిళా గ్రూప్ సభ్యులు కలికోట. భాగ్యలక్ష్మి నగబోతు లక్ష్మి.ముని లక్ష్మీ శ్రీదేవి వనజ లక్ష్మి కొమరవెల్లి రమ .ఫాతిమా,గొట్టిముకుల ఉమారాణి, గొట్టిముకుల జమున కడార్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్ స్కూల్ ను దాత్తత తీసుకున్న పూర్వ విద్యార్థులు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 20):** బోయినిపల్లి మండలం విలాసాగర్ ప్రభుత్వ పాఠశాల ను దత్తత తీసుకొని పాఠశాలను పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా పూర్వ విద్యార్థులందరూ ముందుకు వచ్చామని టీఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు బోయినిపల్లి మండలం విలాసాగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో గత 70 ఏళ్ల నుండి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ టి ఎన్జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివృద్ధి కోసం ఒక కమిటీ వేసుకున్నామని అందరం కలిసి పాఠశాలను పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా ముందుకు వెళ్తామని అన్నారు చదువుకున్న బడిని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గత 70 సంవత్సరాలుగా చదువుకొని ఉన్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# సింగీతం ఆషాడ మాసం బోనాల సందడి...





**తెలంగాణ పత్రిక జూలై 20:** ఆషాడం మాసం చివరి ఆదివారం సందర్భంగా తో సింగీతం లో లో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి కి మహిళాలు అమ్మవారికి పెద్ద ఎత్తున బోనలు సమర్పించారు. తరువాత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామ లో ఉన్న దుర్గమ్మ అమ్మవారికి నిండు కలశలతో అభిషేకం చేశారు. బోనాలతో , కలశలా తో ఆషాడ మాస ఊరంత పండగ వాతావరణం తో కళకలాడింది బోనాల కార్యక్రమంలో మహిళలు, ప్రజలతో పాటు గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాల సందడి...





**తెలంగాణ పత్రిక జూలై 20:** .అంగరంగ వైభవంగా ఆషాడం మాసం చివరి ఆదివారం సందర్భంగా తో మాటూర్ లో లో ఉడురమ్మ తల్లి బోనాల వేడుకలు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉడురమ్మ తల్లికి మహిళాలు అమ్మవారికి పెద్ద ఎత్తున బోనలు సమర్పించారు.తరువాత అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామలో ఉన్న ఉడురమ్మ అమ్మ వారికి నిండు కలశలతో అభిషేకం చేశారు. బోనాలతో , కలశలా తో ఆషాడ మాస ఊరంత పండగ వాతావరణం తో కళకలా డింది బోనాల కార్యక్రమంలో మహిళలు, ప్రజలతో పాటు గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ వస్తే కార్యకర్తల కాళ్లు మొక్కి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలి : మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుకొండ జూలై 20 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల, రైతుల కష్టాలు పట్టించుకునే తీరిక లేదని.. ఆయనకున్నది కేవలం ఢిల్లీకి సంచులు మోయటమే ఆయనకు తెలిసిన విద్య అని మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి విమర్శించారు. ఆదివారం గీసుగొండ మండలంలోని ఊకల్ శివారులోని ఎస్ఎస్ గార్డెన్ లో గీసుకొండ, సంగం మండలాల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు యూరియా అందించలేని ఈ ప్రభుత్వం ఎందుకని ఆయన ప్రశ్నించారు.పదేళ్లలో ఎప్పుడైనా రైతులు యూరియా కోసం లైన్లలో ఉన్నారా..? రైతులు గమనించాలని, ఆశపడి మీరు ఓటేస్తే మిమ్మల్ని నట్టేట ముంచిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెబుదామని అన్నారు. సంగం మండలంలో ఓ రైతు యూరియా బస్తాలను తీసుకుని ఇంటికి వెళుతుండగా నీకు ఎవరు బస్తాలు ఇచ్చారని పోలీసులు ఆ రైతుపై కేసు పెట్టారని.. దీని వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందని, సిగ్గు ఉంటే ఎమ్మెల్యే ఆ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులు మట్టి దందాలు, ఇసుక దందాలు చేస్తూ సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. జిల్లాకు చెందిన ఓ మంత్రి క్రషర్ నిర్వాహకులు కమిషన్లు ఇవ్వడం లేదని వాటిని సీజ్ చేయించి మార్కెట్లో కంకర లేకుండా చేశాడని



అన్నారు. గాలిలో గెలిచిన ఇక్కడ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయనకు ఏం చేయాలో తెలియక నేను గతంలో శంకుస్థాపన చేసిన పనులకు శిలాఫలకాలు తొలగించి మళ్లీ శిలాఫలకాలు వేస్తూ శంకుస్థాపన చేస్తూ తిరుగుతున్నాడని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని మీరు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. కొత్తవారిని పార్టీలోకి తీసుకువచ్చేది లేదని మీలో ఉన్న నాయకులను గుర్తించి మీరు గ్రామస్థాయిలో సమావేశం నిర్వహించి మీరు సూచించిన వ్యక్తికే పార్టీ టికెట్లు ఇస్తానని ఆయన తెలిపారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు నాతో ఉండి పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత పార్టీ మారిన నాయకులను మళ్లీ పార్టీలోకి తీసుకునేది లేదని వాళ్ళు వస్తే గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తల కాళ్లు మొక్కి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని అన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని.. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చిందని వాటిలో డీజిల్ పోయక గ్రామాల్లో ట్రాక్టర్లు మూలకు పడ్డాయని అన్నారు. కేసీఆర్ పేదవారికి విద్యా అందించాలని గురుకులాలు పెడితే గురుకులాల నిర్వీర్యానికి ఈ ప్రభుత్వం పూనుకుందని ఆయన పండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థుల చావుకు కారణమైన ఈ ప్రభుత్వాన్ని కఠినంగా శిక్షించాలని ఆయన హెచ్చరించారు. గురుకులాల్లో చదువుకునే విద్యార్థుల చేత వంటలు చేయించాలని జీవో జారీ చేసిన ఈ ముఖ్యమంత్రికి ఏం చెప్పాలని కనీసం సిగ్గు, శరం ఉందా అని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రాష్ట్రాన్ని దోచుకుని ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, సంగం మండల అధ్యక్షుడు సారంగపాణి. జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు. మాజీ జెడ్పిటిసి సుదర్శన్ రెడ్డి. నాయకులు బోడకుంట్ల ప్రకాష్, ముంత రాజయ్య, గోలి రాజయ్య. సాగర్ రెడ్డి. గుర్రం రఘు. ప్రమోద్. సోషల్ మీడియా కన్వీనర్ రఘుపతి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కృషితో పచ్చదనానికి

## నిలయంగా మారిన పల్లె ప్రకృతి వనాలు



కందుకూరు, జూలై 20 : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కృషి వల్ల పచ్చదనంతో పల్లెలు మురుస్తున్నాయి. పర్యావరణం మెరుగుపడుతుంది. సకాలంలో వర్షాలు కురిసి పల్లెలు ప్రగతి పథం వైపు పయనిస్తున్నాయి. పచ్చదనం పెంచేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామానికి ఒక పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. అవి నేడు పచ్చదనంతో పల్లెలు మురిసేలా చేస్తున్నాయి. ఏడేళ్ల క్రితం గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పల్లె పకృతి వనాల్లోని మొక్కలు ఏ పుగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు పలు ప్రయోజనాలు ఆశిస్తూ ప్రభుత్వం ప్రకృతి వనాలకు శ్రీకారం చుట్టింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఉండగా.. వీటన్నింటిలోనూ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామంలో 2 వేల నుంచి 4వేల మొక్కలను నాటారు. దీనికోసం ఒక్కో ప్రకృతి వనానికి రూ.5లక్షల నుంచి 7 లక్షల వరకు ఖర్చు చేశారు. కరోనా సమయంలో కొన్ని ఇబ్బందులు తలెత్తినా వాటిని అధికారులు, ప్రజాప్రతినిధులు అధిగమించేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పల్లె ప్రకృతి వనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అవి ఇప్పుడు పచ్చదనానికి నిలయంగా మారాయి. దీంతో కేసీఆర్ కృషిని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ప్రకృతి వనాల మధ్య ఏర్పాటు చేసిన కాలి బాటల్లో వాకింగ్ చేస్తూ ఉదయం, సాయంత్రం సేద తీరుతున్నారు.

# ఇంటి పన్నులే ఆధారం



హైదరాబాద్, జులై 20: తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో వరుసగా నాలుగో రోజు వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంబర్‌పేట్, తార్నాక, ఉప్పల్, హబ్సిగూడ, మలక్ పేట, చాదర్‌ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, హిమాయత్ నగర్, నల్లకుంటతోపాటు బషీర్‌బాగ్‌లో భారీ వర్షం కురుస్తుంది బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి అవరించి ఉంది. దీంతో జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ క్రమంలో రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ వెల్లడించింది. అలాగే తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుందని సూచించింది అందులోభాగంగా హైదరాబాద్ సహా 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మరోవైపు శని వారం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు ఆయన సూచించారు.ఇంకోవైపు జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్‌వర్క్స్‌తోపాటు ఇతర అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు. భారీ వర్షాలపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు సీఎం సూచించారు. నగరంలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



బిజినేపల్లి : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వట్టెం గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిసరాల్లో హరిత హారంలోభాగంగా ఆదివారం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పచ్చదనం పెంచడం వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, తద్వారా పంటలు బాగా పండుతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటి రక్షణ కంచలు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్ రెడ్డి, అభివృద్ధి కమిటీ చైర్మన్ అనంత నరసింహా రెడ్డి, నిత్యాన్న సత్రం కమిటీ అధ్యక్షులు వాస ఈశ్వరయ్య, సందడి రామచంద్రా రెడ్డి, సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సుబ్బా రెడ్డి, చంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, హకీమ్ మురళి, బండారు రాజశేఖర్, బాదం కృష్ణయ్య, శ్రీరామ్ రెడ్డి, భాస్కరాచారి, తిరుపతయ్య, ఈశ్వర్, రాములు, శీను, నసీర్, ఎంపీడీవో కథలప్ప, నవోదయ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి

ఊట్కూర్ : నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో శక్తి ఫౌండేషన్ 5 వ వార్షికోత్సవం సందర్భంగా యువకులు ఆదివారం రక్తదానం చేశారు. శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతనపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నారాయణపేట యశోద కేర్ హాస్పిటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రీతి రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ.. రక్త దానంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ప్రసవ సమయంలో రక్తం అత్యవసరమవుతుందని పేర్కొన్నారు. రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శక్తి ఫౌండేషన్ ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఫౌండేషన్ అధ్యక్షుడు




శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో 25 వేల మంది రోగులకు అత్యవసర సమయంలో తెల్ల రక్త కణాలు, ప్లాస్మా, రక్తదానం చేశామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. రక్తదానం చేసిన యువకులకు శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమంలో డాక్టర్ భరత్ రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎల్కోటి జనార్ధన్ రెడ్డి, వసంత కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జమీర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వడ్ల మోనప్ప, మాజీ ఉప సర్పంచ్ ఒబెదుర్ రహిమాన్, జేవీవీపీఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ హాజమ్మ, బీఎస్పీ మండల అధ్యక్షుడు గౌతమ్, ఎంఐఎం జిల్లా నాయకులు పాషా, మునీర్, శక్తి ఫౌండేషన్ సభ్యులు నరేష్, ఉత్తేజ్, అర్ఫత్ అలీ, అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలో ఉంటే కష్టాలు, నష్టాలు : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ : కాంగ్రెస్ అంటే కర్మ కాలిన పార్టీ అని , ఆ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్ర ప్రజలకు కష్టాలు , నష్టాలు ఉంటాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌నర్వా మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ నిర్వాహకానికి హైకోర్టు మెట్టికాయలు వేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కోసం హడావుడి చేస్తున్నాడని, రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని మరొక్కసారి పన్నాగం పన్నారని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తీసుకువెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లె తీర్పు నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన అనుమతుల ప్రకారంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి తమ ప్రభుత్వంలో వచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఆరోపించారు. మక్తల్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో చిట్టెం సుచరిత రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ లక్ష్మణ్, మరి కల్ మాజీ ఎంపీపీ శశికళ రాజవర్ధన్ రెడ్డి, నాయకులు దండు అయ్యప్ప, విజయ్, జనార్ధన్, అశోక్,శంకర్,శేఖర్‌యాదవ్,రాజారెడ్డి,నరసింహ, మాధవరెడ్డి లతోపాటు కార్యకర్తలు ఉన్నారు.




# మోదీ బిగ్ బ్రదర్‌లా ఉండాలి బిగ్‌బాస్‌లా కాదు కేటీఆర్ హితవు

హైదరాబాద్, జూలై 20 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిగ్‌బాస్‌లా కాకుండా బిగ్ బ్రదర్‌లా వ్యవహరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదని సూచించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆదివారం నిర్వహించిన జర్నలిజం టాక్ షోలో కేటీఆర్ మాట్లాడారు. జర్నలిస్టు మారియాతో సుమారు అర్ధగంటపాటు జరిగిన టాక్ షోలో కేటీఆర్ అనేక అంశాలను ప్రస్తావించారువలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. 2020-21 కొవిడ్ కాలంలో యూపీ, రాజస్థాన్‌తోటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేసి స్వస్థలాలకు పంపించారని చెప్పారు. దేశంలో ఇలా పంపించిన తొలి ముఖ్యంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు.హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితిపార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జనాభా పరంగా కావద్దని కేటీఆర్ అన్నారు. కేంద్రం ఆదేశాల మేరకు నాడు దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించాయని.. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పుడు జనాభా పరంగా బాగా ఉన్నాయన్నారు. జనాభా పరంగా పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది



రాష్ట్రాల అజమాయిషి పెరుగుతుందని తెలిపారు. ఇది భారతదేశానికి ఎంతో ప్రమాదకరమని.. దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దేశాన్ని మొత్తం హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.సమాఖ్య స్ఫూర్తికి మోదీ గండి' బీజేపీకి లాభం ఉంటేనే ఏదైనా పనిచేస్తుంది. పార్టీపరంగా తనకు ఏమి లాభం లేదని ఏమీ చేయదు. కశ్మీర్‌ను రెండు రాష్ట్రాలుగా ఎవరైనా మార్చాలని అడిగారా? ఎందుకు మార్చారు. రాజకీయ ప్రయోజనం కోసం కాదా? మోదీ సర్కారు భారత దేశ సమాఖ్య స్ఫూర్తికి గండికొడుతున్నారు. ప్రధాని మోదీ బిగ్ బ్రదర్‌గా ఉండాలి. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదు. 2014-23 వరకు మోదీకి పూర్తిగా ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. అంశాలవారీగా మద్దతు ఇచ్చాము. సమాఖ్య దేశంలో రాష్ట్రాలు, దేశం కలిసి వెళ్లాలన్నదే తమ అభిమతం. ఎంఎస్ఎంఈ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టండి. అక్కడ మంచి వనరులు ఉన్నాయి.' కేటీఆర్ తెలిపారు.హిందీ ప్రమోషన్‌కు కోట్ల నిధులు' హిందీని బలవంతంగా దక్షిణాదిపై ఎందుకు రుద్దుతున్నారు. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అలాంటి దేశంలో హిందీ భాష అందరూ నేర్చుకోవాల్సిందేనని చెప్పడం తగదు. హిందీ ప్రమోషన్ కోసం కేంద్రం రూ. కోట్లు కేటాయిస్తున్నది. తెలుగు కోసం ఎందుకు నిధులు ఇస్తలేరు? దేశంలో 22 అధికార భాషలు ఉన్నాయి. సంస్కృతి, స్థానిక ఉనికికి ప్రతీకలుగా భాషలు ఉంటాయి. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాజ్‌ఠాక్రే కూడా మరాఠీని బలవంతంగా రుద్దవద్దు. తెలుగు, తమిళనాడు.. ఎక్కడా బలవంతంగా రద్దుతున్నారు? దేశానికి రాజ్య భాష ఎందుకు? స్వాతంత్ర్యం ఇచ్చి ఇన్నేండ్లయింది. ఇప్పటికీ అందరూ బాగానే ఉన్నారు. ఇప్పుడు కొత్త హిందీ అనేది అందరిపై ఎందుకు బలవంతంగా రుద్దాలి?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు :



మాగనూరు జులై 20 : రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బ ందులు కలకుండా చూసుకోవాలని నారాయణపేట్ జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. ఆదివారం మాగనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతు ఆగ్రో సేవ కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ప్రస్తుత అవసరాలకు మేర రైతులు యూరియా కొనుగోళ్లు చేయాలన్నారు. చాలా మంది రైతులు ముందస్తుగానే రెండవ, మూడవ దఫా ఎరువులు కొని దాచుకుంటున్నారు. అలా కాకుండా ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే కొనుగోలు చేయాలని కోరారు. మార్కెట్ నుండి ఎప్పటికప్పుడు యూరియా సరఫరా చేస్తాం అని తెలిపారు.ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకారం కేంద్రంలో 1500 బస్తాలు, రైతు ఆగ్రో సేవా కేంద్రంలో 500 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజు కూడా వస్తూ ఉంటుందని, రైతులు అధైర్య పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్. పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి రైతు అగ్రో సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై బియ్యం ఎప్పుడు ఇస్తారు



పరిగి, జూలై 20: ప్రభుత్వం కొత్తగా తెల్లరేషన్‌కార్డులను అందజేస్తుందని ఊరూరా తిరిగి అధికార పార్టీ నాయకులు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేస్తుండగా వాటికి రేషన్ కోటా కేటాయింపులు ఇప్పటివరకు జరగకపోవడంతో బియ్యం ఎపుడు ఇస్తారని కార్డుదారులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇటీవల తెల్ల రేషన్‌కార్డులు జారీ చేసింది. మే 25వ తేదీ లోపు మంజూరైన వాటికి జూన్ నెలలో కేంద్ర ప్రభుత్వ సూచనతో మొత్తం రేషన్‌కార్డుదారులకు మూడు నెలలకు సరిపడ రేషన్ బియ్యం అందజేశారు. వికారాబాద్ జిల్లాలో 2.41లక్షల పైచిలుకు తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ కార్డుదారులందరికీ జూన్ నెలాఖరు లోపు మూడు నెలల బియ్యం పంపిణీ చేపట్టారు. మే 25వ తేదీ తర్వాత దరఖాస్తు చేసుకున్న వారికి, గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా పరిధిలో మొత్తం 17,563 కొత్త రేషన్‌కార్డులు ఇటీవల మంజూరు చేశారు. వాటిలో వికారాబాద్ నియోజకవర్గానికి 3267 రేషన్‌కార్డులు, పరిగి నియోజకవర్గానికి 5629 కార్డులు, కొడంగల్ నియోజకవర్గానికి 2579 కార్డులు, తాండూరు నియోజకవర్గానికి 6021కార్డులు, చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని నవాబుపేట మండలానికి 67 తెల్ల రేషన్‌కార్డులు మంజూరు చేశారు. ఈ మేరకు ఆయా మండలాల పరిధిలోని గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యేల చేతులమీదుగా రేషన్‌కార్డుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేపడుతున్నారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# బిజెపి రాష్ట్ర నాయకులు జగన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ



తెలంగాణ పత్రిక జూలై 20 సంగారెడ్డి పట్టణంలోని కింది బజార్ లోని బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి రెడ్డి జిల్లా దళిత జర్నలిస్టుల ప్రధాన కార్యదర్శి బాబురావు నాయకులు యాదగిరి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

# చిట్టాపూర్ లో గోరింటాకు సంబరాలు



మల్లాపూర్ జూలై 20 (తెలంగాణ పత్రిక):చిట్టాపూర్ గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళలందరూ కలిసి గోరింటాకు సంబరాలను నిర్వహించారు గ్రామంలో గోరింటాకు చెట్లనుండి గోరింటాకు సేకరించి మెత్తగా నూరి వారి అందమైన చేతులకు అలంకరించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ అనాది గా అన్ని మతాలవారు ఏదో ఒక సందర్భంలో ఆచారంగా వాడుతున్నట్టు వాళ్లు తెలిపారు గోరింటాకు వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని వర్షాకాలంలో సంభవించే అనేక రకాల బ్యాక్టీరియా ఫంగస్ వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుందని చుండ్రు నివారణకు జుట్టు పెరుగుదలకు కూడా ఉపయోగపడుతుందని గోరింటాకు అనేక ఔషధాలకు ఉపయోగపడుతుందని గంగా గౌరీ దేవత మూర్తులకు ప్రతిరూపమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కావ్య హారిక భావన సరిత రమ శిరీష ప్రత్యూష కృష్ణవేణి నిహారిక రష్మిక తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు





సంగారెడ్డి జూలై 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి మాణిక్యం:సంగారెడ్డి పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ లోని సంగమేశ్వర స్వామి దేవాలయం నుంచి మహిళలు ఊరేగింపుగా బోనాలను తీసుకెళ్లి దుర్గమ్మ అమ్మవారికి సమర్పించారు. మధ్యలో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. పోతురాజులు శివసత్తుల మధ్యలో సాగినటువంటి విన్యాసాలు సంగారెడ్డి పట్టణ ప్రజలను అందర్నీ ఆకట్టుపడేశాయని అలాంటి అలంకరణతో చేసినటువంటి ముదిరాజు ల బోనం ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఇలాంటి ఊరేగింపు బోనాలు ముదిరాజ్ తరఫున ఎన్న డూ చేయలేదని మొదటిసారిగా ఇలాంటి బోనాలు తీయడం చర్చనీయంగా అందరూ అనుకుంటున్నారు. ఏది ఏమైనా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.

# ముస్లింలు జీవిత కాలంలో ఎంతో పవిత్రంగా సహసోపేతంగా భావించే లిహాజ్ యత్ర

**పెబ్బేరునుండి బయలుదేరిన జామే మసీద్ ఇమామ్ హాజ్ యాత్రికులకు ఘనంగా సన్మానం**



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 20:పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించి, ఎంతో పవిత్రమైన హాజ్ యాత్ర ను ఎలాంటి అవంతరాలు లేకుండా విజయ వంతంగా పూర్తి చేసుకోవాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, మండలం సీనియర్ నాయకులు బురమోని రాములు యాదవ్, దయాకర్ రెడ్డి, సర్వేష్, వెంకట రమణ, మైనార్టీ నాయకులు షకీల్ ఆర్టిబ బాషా, బునాదీపురం నరేందర్ 5వ, 8వ, 12వ వార్డ్ ఇంచార్జిలు శివకుమార్, జాంగిర్, రంగం నర్సింహా, సత్యా నారాయణ రెడ్డి నాయకులు బలరాం నాయక్, శ్రీరాములు, గంధం ఉత్తమ్, బద్రు, ప్లంబర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన ఎస్ఎన్ఆర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 20: పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బస్వాపురం రాములు మృతి చెందిన విషయాన్ని మండల అధ్యక్షులు వనం రాములు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే 5,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే రంగాపురం కృష్ణారెడ్డి కూడా 5,000/- ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, సాయినాథ్,మజ్జిద్, బీఆర్ఎస్ యువ నాయకులు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ ఎర్రంసిద్ధు, వేణు, అరుణ్ రంగాపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు బీసన్న, చెంద్రాయుడు గ్రాము, ఆంజనేయులు, కృష్ణ, రాములు, మధు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీని రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి



తెలంగాణ పత్రిక జూలై20 రాయికోడ్ మండల కేంద్రంలోని రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేయడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలోనే . ఇందిరమ్మ ఇండ్లు 500 గ్యాస్ రైతు భరోసా మహిళలకు ఒక మహిళ కోటి మంది మహిళలతో చేయడమే ప్రభుత్వం లక్ష్యమని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితోటి అందోల్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు

# సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం ఎస్సై రావుల రణధీర్

నర్సంపేట జులై 20 తెలంగాణ పత్రిక :దుగ్గొండి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించిన ఎస్సై రావుల రణధీర్ మండలంలో గ్రామాల్లో రోజు రోజుకు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రావుల రణధీర్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘం ఆవరణలో గ్రామస్తులు, రైతులతో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గత కొన్ని కొన్ని రోజులగా జరుగుతున్న దొంగతనాలు, చైన్ స్నాచింగ్, పట్ల వివరించారు.అలాగే రాబోయే ఎన్నికల్లో ప్రజలు, ఓటర్లు పాటించి వెలసిన జాగ్రత్తల గురుంచి క్షుణ్ణంగా వివరించారు. మండలంలో ఎవరైనా అనుమానిత వ్యకలు కనపడితే పోలీస్





లకు సమాచారం ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనవద్దని ఎస్సై రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మెగా ఆయిల్ ఫామ్ కార్యక్రమం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట జులై 20 తెలంగాణ పత్రిక:లక్ష్మీపురం గ్రామం దుగ్గొండి మండలం లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ మెగా ఆయిల్ పాము కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయిల్ పామ్ మొక్కను నాటడం జరిగింది. కార్యక్రమంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలో 30 ఇయర్స్ వరకు దిగుబడి వస్తుందని ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది కావున దరఖాస్తు చేసుకోవాలనీ చెప్పారు .పంటల మార్పిడి చేపట్టాలి నానో యూరియా వాడాలి అని చెప్పారు .మన భూములు ఆయిల్ పామ్ కి అనుకూలం



భవిష్యత్తు బాగుంటాడి అని చెప్పారు.వరంగల్ జిల్లా ఉద్యాన అధికారీ శ్రీనివాస్ మట్టాడుతూ ఆయిల్ పామ్ పంటకి చట్టం ఉందని ప్రభుత్వం రేటు నిర్ణయిస్తుందని రైతుకు మంచి లాభం వస్తుంది అని ఆయన తెలిపారు.సతీష్ నారాయణ కలెక్షన్ పాయింట్ కూడా నర్సంపేటలో ప్రారంభించాము కావున రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిని జ్యోతి , ఫీల్డ్ అధికారులు అనిల్ ,రిషి ,జీవన్ ,కార్తీక్ ,అఖిల్,ప్రవీణ్ , కుమార్ రైతులు దామోదర రెడ్డి ,ప్రతాప్ రెడ్డి ,సంపత్ రావు,యుగంధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వానమ్మ వానమ్మా.. వానమ్మా..

# ఒక్కసారైనా వచ్చిపోయే వానమ్మా



- తెలంగాణలో లోటు వర్షపాతం
- పంటల సాగుపై తీవ్ర ప్రభావం
- ఊరూవాడా బోనాలతో అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తూ వర్షాలు కురవాలని వేడుకుంటున్న జనాలు రైతులు

**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని దిక్కుతోచని పరిస్థితిలోకి నెట్టేశాయి.. రాష్ట్రంలో గత రెండు మూడు రోజుల నుంచి కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తున్నా ఆశించిన వర్షపాతం నమోదు కావడం లేదు... ఈ ఏడాది జూన్ 1వతేదీ నుంచి జులైలో ఇప్పటివరకూ తెలంగాణలో సాధారణ వర్షపాతం 26.28 సెంటీమీటర్లు కాగా వర్షాభావ పరిస్థితులతో 20.48 సెంటీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. అంటే ఈ ఏడాది 50 రోజుల్లో తెలంగాణలో సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదైంది. హైదరాబాద్ నగరంలో జూన్ 1వతేదీ నుంచి ఇప్పటివరకూ గడచిన 50 రోజుల్లో సాధారణ వర్షపాతం కంటే 60 శాతం తక్కువగా కురిసింది. ఒక్క హైదరాబాద్ నగరంలో సాధారణ వర్షపాతం 201.3 మిల్లీమీటర్లు కాగా, 86.1 మిల్లీమీటర్ల వర్షమే కురిసింది. హైదరాబాద్ లోనే అత్యల్ప వర్షపాతం నమోదైంది..



### తెలంగాణలోని రెండు జిల్లాల్లోనే సాధారణం కంటే అధిక వర్షాలు నమోదు

ఆదిలాబాద్ జిల్లాలో సాధారణం కంటే 13 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్ జిల్లాలో 341.7 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం కాగా ఈ ఏడాది 386 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ 15 శాతం అధిక వర్షపాతం నమోదైంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సాధారణ వర్షపాతం 345 మిల్లీమీటర్లు కాగా, గత 50 రోజుల్లో 395.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మాత్రం సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు.. దీన్ని బట్టి అడవుల ప్రాధాన్యం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు..



### 31 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు

తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 31 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. హైదరాబాద్ లో 60 శాతం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 57 శాతం, నిర్మల్, నల్గొండ జిల్లాల్లో 56 శాతం, పెద్దపల్లిలో 55 శాతం,సూర్యాపేటలో 54 శాతం, సంగారెడ్డి జిల్లాలో 53 శాతం, జైశంకర్ భూపాలపల్లి,యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 49 శాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. వర్షాకాలంలో నైరుతి రుతుపవనాల వల్ల కురవాల్సిన వర్షం కురవక పోవడంతో తెలంగాణలోని 31 జిల్లాల్లో రైతులు అల్లాడుతున్నారు. పంటలు వేసినా వర్షాల్లేక వేసిన విత్తనాలు మొలకెత్తడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.. వరంగల్ జిల్లాలో 38 శాతం, వికారాబాద్ లో 44 శాతం, రంగారెడ్డిలో 44 శాతం, మెదక్ లో 38 శాతం, కరీంనగర్ లో 32 శాతం, ఖమ్మంలో 28 శాతం,హనుమకొండలో 23 శాతం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, జనగాం, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల్, ములుగు, నాగర్ కర్నూల్, నారాయణ పేట, నిజామాబాద్, రాజన్నసిరిసిల్ల, సిద్ధిపేట, వనపర్తి జిల్లాల్లోనూ సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది..

### ఈదురుగాలుల్లో తేమశాతం తగ్గడం వల్లే వర్షాభావ పరిస్థితులు

తెలంగాణ రాష్ట్రంలో వీస్తున్న ఈదురుగాలుల్లో తేమశాతం తగ్గడం వల్లనే వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని భాతర వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.. దేశంలోని తెలుగు రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తున్నా, తెలంగాణలో నైరుతి రుతుపవనాల ప్రభావం ఆశాజనకంగా లేదని ఆయన పేర్కొన్నారు. ద్రోణి ప్రభావం వల్ల ఈశాన్య రాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తున్నా, తెలంగాణలో ముఖం చాటేశాయని అంటున్నారు..

### కొనసాగుతున్న ద్రోణి ప్రభావం

రుతుపవనాల ద్రోణి ప్రభావం వల్ల పశ్చిమ వాయువ్య దిశల నుంచి గాలి వీస్తున్న నేపథ్యంలో తెలంగాణలోని పలు జిల్లాల్లో జులై 24వతేదీ వరకు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పలు చోట్ల కురిసే అవకాశం ఉండటంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించారు.. ఉత్తర తెలంగాణలోని కొము రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల్, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ తో పాటు జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువ నగిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముంది.

### ఖరీఫ్ సాగు ఆలస్యం

తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఆశించిన మేర పంటలు వేయలేదు.. రానున్న వారం రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని శాస్త్రవేత్తలు చెబుతున్న నేపథ్యంలో పంటల సాగు ముమ్మరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. సాధారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా, జులై నుంచి ఆగస్టు మొదటి వారం వరకు రైతులు పంటలు వేస్తారు.. కొంచెం ఆలస్యం అయినా ఖరీఫ్ సాగు ఆశాజనకంగా ఉండవచ్చని అంచనా వేశారు.. తెలంగాణలో 1.36 కోట్ల ఎకరాలు వర్షాధార పంటలు కాగా, ఇందులో 65 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారు..

### ఆగస్టు నెల వరకు వర్షాలు చూసి ప్రత్యామ్నాయ ప్రణాళిక

తెలంగాణలో ఆగస్టు నెల వరకు చూసి వర్షాభావ పరిస్థితులు ఇలానే కొనసాగితే ప్రత్యామ్నాయ ప్రణాళికను వ్యవసాయ శాఖ రూపొందిస్తుంది.. ఖరీఫ్ సీజనులో పంటలు వేయడం ఆలస్యం అయితే స్వల్పకాలిక పంటలైన పెసర, నువ్వులు, అలసందలు లాంటి పంటల సాగుకు కావాల్సిన విత్తనాలను వ్యవసాయ శాఖ రైతులకు పంపిణీకి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.. కరవు పరిస్థితులు ఏర్పడితే పశువులకు పశుగ్రాసంతో పాటు మినరల్ మిక్చర్ సప్లయి చేయనున్నారు.. ఏదిఏమైనా జూలై చివరి వారం లో భారీవర్షాలు కురిసే అవకాశముందని చెప్పడంతో రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. నాట్లు వేసిన రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.. మరోవైపు వానమ్మ వానమ్మా.. వానమ్మా.. ఒక్కసారైనా వచ్చిపోయే వానమ్మా అంటూ దేవుళ్ళకు మొక్కుతున్నారు.. ఊరూవాడా బోనాలతో అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తూ వర్షాలు కురవాలని జనాలు రైతులు వేడుకుంటున్నారు..

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143